# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,165 | పేజీలు -12 | మంగళవారం - 14 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-


## పోప్ లియోకు క్రైమ్స్ అంటే చాలా ఇష్టం!



- అణ్వాయుధాలను వ్యతిరేకించరు.. నాకు నచ్చలేదు: డొనాల్డ్ ట్రంప్
- అమెరికా- ఇరాన్ మధ్య ఇస్లామాబాద్ వేదికగా జరిగిన చర్చలు విఫలం కావడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏం చేయబోతున్నారని పలు దేశాల్లో ఉత్కంఠ నెలకొంది.

అమెరికా- ఇరాన్ మధ్య ఇస్లామాబాద్ వేదికగా జరిగిన చర్చలు విఫలం కావడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏం చేయబోతున్నారని పలు దేశాల్లో ఉత్కంఠ నెలకొంది. మిగతా 2లో

## 'ఆధునిక కాలపు హిట్లర్' నెతన్యాహు : టర్కీ



- ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును 'ఆధునిక కాలపు హిట్లర్'గా టర్కీ అభివర్ణించింది.
- టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ వ్యాఖ్యలపై ఇరు దేశాల మధ్య పెరుగుతున్న మాటల యుద్ధంపై టర్కీ విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది.

అంకారా: ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును 'ఆధునిక కాలపు హిట్లర్'గా టర్కీ అభివర్ణించింది. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ వ్యాఖ్యలపై మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్లపై రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారు

'మీరు చేస్తే తప్పుకాదు.. మేము చేస్తే తప్పా?'
ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఎక్స్ పోస్టుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు.
మహిళా రిజర్వేషన్లపైన సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని తెలిపారు.
మహిళల రిజర్వేషన్ల గురించి కాంగ్రెస్ ఎందుకు పట్టించుకోలేదు..



ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఎక్స్ పోస్టుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. మహిళా రిజర్వేషన్లపైన సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని తెలిపారు. 15, 16, 17 తేదీల్లో పార్లమెంట్‌లో జరిగే చర్చలో అందరు ఎంపీలు మాట్లాడవచ్చని వెల్లడించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్లపై రాజకీయాలు చేయొద్దని కాంగ్రెస్‌ని కోరారు.దశాబ్దాలుగా కాంగ్రెస్ పరిపాలన చేసిందని.. మిగతా 2లో

- ★ మహిళా రిజర్వేషన్లు, డీ లిమిటేషన్‌పై మోదీని ప్రశ్నించిన రేవంత్
- ★ మహిళా రిజర్వషన్ల ముసుగులో డీలిమిటేషన్ ముందుకు తీసుకురావడం సరికాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానికి ట్వీట్ చేశారు.
- ★ డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఈ నిర్ణయంతో బీజేపీకి తాత్కాలికంగా లాభం జరగవచ్చు కానీ కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- ★ ఈ మేరకు డీలిమిటేషన్ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.
- ★ మహిళా రిజర్వేషన్లు, డిలిమిటేషన్ వేర్వేరు అంశాలని, మహిళా కోటాను వెంటనే అమలు చేస్తే స్వాగతిస్తాం. కానీ మహిళా రిజర్వేషన్లను ఒక ముసుగుగా ఉపయోగించి జనాభా ఆధారితంగా లోక్‌సభ స్థానాల డిలిమిటేషన్‌ను ముందుకు తీసుకురావడం సరికాదన్నారు.
- ★ పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనం ముఖ్యం అని డిలిమిటేషన్‌కు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలన్నారు.
- ★ లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై జాతీయ ఏకాభిప్రాయం అవసరం అని ఈ విషయంలో అన్ని పార్టీలతో చర్చించాలని సూచించారు.

## బీజేపీకి లాభం కోసం
# దేశానికి నష్టం వద్దు

**డిలిమిటేషన్ పై మోడీకి రేవంత్ రెడ్డి ట్వీట్**

**పార్టీ కంటే జాతీయ ప్రయోజనం ముఖ్యం**

**డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడం సరైంది కాదు**

**దక్షిణాది రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలకు అన్యాయం**



డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఈ నిర్ణయంతో బీజేపీకి తాత్కాలికంగా లాభం జరగవచ్చు కానీ కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు డీలిమిటేషన్ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మహిళా రిజర్వేషన్లు, డిలిమిటేషన్ వేర్వేరు అంశాలని, మహిళా కోటాను వెంటనే అమలు చేస్తే స్వాగతిస్తాం. కానీ మహిళా రిజర్వేషన్లను ఒక ముసుగుగా ఉపయోగించి జనాభా ఆధారితంగా లోక్‌సభ స్థానాల డిలిమిటేషన్‌ను ముందుకు తీసుకురావడం సరికాదన్నారు .పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనం ముఖ్యం అని డిలిమిటేషన్?కు ప్రత్యామ్నాయ మార్గాలు మిగతా 2లో

## ఆర్టీసీనీ విలీనం చేయాలి



- సీఎం రేవంత్ రెడ్డికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని లేఖ
- టీజీఎస్‌ఆర్‌టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, పలు కార్మికుల ప్రధాన డిమాండ్లలతో ఆర్‌టీసీ కార్మికులు సమ్మెకు వెళ్లకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు.
- ఏప్రిల్ 13వ తేదీన లేబర్ కమిషన్ వద్ద జరిగే సమావేశానికి ఆర్‌టీసీ యాజమాన్యం హాజరై సమ్మె నివారణకు చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

టీజీఎస్‌ఆర్‌టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, పలు కార్మికుల మిగతా 2లో

## లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన రాజ్యాంగంపై దాడి



- ⌘ లోక్‌సభ లో సీట్ల సంఖ్యను పెంచేందుకు చేపట్టిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ 'రాజ్యాంగంపై దాడి' గా అభివర్ణించారు.
- ⌘ అదేవిధంగా 'నారీ శక్తి వందన్ అధినియమ్' కు సవరణను ప్రవేశపెట్టిన సమయంపై కేంద్రాన్ని ఆమె ప్రశ్నించారు.

లోక్‌సభ లో సీట్ల సంఖ్యను పెంచేందుకు చేపట్టిన నియోజకవర్గాల మిగతా 2లో

## ఈ మూడు నిర్మాణాల్లో
# సమస్యలు ఒకే విధంగా ఉన్నాయి

**కాళేశ్వరం పనులకు 'స్టీరింగ్ కమిటీ'**

- కన్వీనర్‌గా నీటిపారుదల రంగ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా
- తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ ఆదేశం
- కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.



కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మిగతా 2లో

## 21వ శతాబ్దంలో తీసుకున్న నిర్ణయాల్లో
# ఒకటిగా చరిత్రలో నిలిచిపోతుంది

**అతిపెద్ద నిర్ణయాన్ని తీసుకోబోతున్నాం**

- 21వ శతాబ్దం మహిళలదే.. మోదీ
- దేశ రాజధాని వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు.
- త్వరలో అతిపెద్ద చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకోబోతోన్నామని అన్నారు.
- 21వ శతాబ్దంలో తీసుకున్న నిర్ణయాల్లో ఒకటిగా చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు.



దేశ రాజధాని వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. త్వరలో అతిపెద్ద చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకోబోతోన్నామని అన్నారు. 21వ శతాబ్దంలో తీసుకున్న నిర్ణయాల్లో మిగతా 2లో






- ➤ కరెంటు ఇవ్వరు, రైతుబంధు వేయరు, బోనస్ ఇవ్వరు, పండిన పంటను మద్దతు ధరకు కొనరు.. మీ ప్రభుత్వం రైతుల కోసమా? లేక కాంట్రాక్టర్లు, దళారుల కోసమా? అని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ప్రశ్నించారు.
- ➤ ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి జొన్నలు, సన్ ఫ్లవర్, వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు.
- ➤ సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట రైతు సేవా కేంద్రంలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ని హరీశ్‌రావు సందర్శించారు.
- ➤ కోటా అయిపోయిందంటూ కొనుగోళ్లు నిలిపివేయడంతో వారం రోజులుగా అక్కడే పడిగాపులు కాస్తున్న రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.
- ➤ ఎందుకు కొనుగోలు చేయడం లేదని అధికారులను నిలదీశారు.

## మీ ప్రభుత్వం రైతుల కోసమా?
# దళారుల కోసమా?

**సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు**

**ఎందుకు కొనుగోలు చేయడం లేదు**

**మద్దతు ధరకు కొనే పరిస్థితిలో కూడా లేదు**

హరీశ్ రావు వెంట సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... ఏటిగడ్డ సంఘం తదితర మిగతా 2లో



## రాష్ట్రంలో కాంగ్రెస్ 'దోచుకో-దాచుకో' పథకం నడిపిస్తోంది



- ❖ రూ.వేల కోట్ల అవినీతిలో సీఎం కుటుంబం
- ❖ సింగరేణి కాంట్రాక్టుల్లో సైట్ విజిట్ పేరుతో దోచుకుంటున్నారు
- ❖ మంచిర్యాల జిల్లా పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్
- ❖ సీఎం, ఆయన బావమరిదిపై సిట్ విచారణ చేయించాలని డిమాండ్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 'దోచుకో-దాచుకో' అనే కొత్త పథకాన్ని ప్రారంభించిందని, ముఖ్యమంత్రి నుంచి మిగతా 2లో

# త్రీ టౌన్ పోలీస్ స్టేషన్




ఖమ్మం.. లోకల్ గైడ్' ఖమ్మం జిల్లా+రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రజల్లో మరింత చైతన్యం రావాలి : ఇన్స్పెక్టర్ మోహన్ బాబురోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రజల్లో మరింత చైతన్యం రావాలని ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు అన్నారు.దేశవ్యాప్తంగానే కాకుండా రాష్ట్రంలోనూ రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో వీటి నియంత్రణ కోసం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 13 నుంచి 18 వరకు చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమాలలో భాగంగా టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో నగరంలోని మిర్చి మార్కెట్ కు వచ్చే రైతులకు, ట్రాలీ డ్రైవర్లకు అవగాహన పెంపొందించేందుకు వీలుగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.



## లచ్చగూడెం గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్, ఆధ్వర్యంలో లచ్చగూడెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కమిటీ:



చింతకాని:లోకల్ గైడ్: గ్రామపంచాయతీలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయి, గ్రామంలో జరిగే కార్యక్రమాలు, ఉచిత బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, బీటీ రోడ్లు, సిసి రోడ్లు మొదలగు పనులు చేపట్టడం జరిగింది, ఎక్కడ గ్రామపంచాయతీ ఆఫీస్

## ఇంటర్ ఫలితాలలో బట్ట హారిక ప్రతిభ 992/1000 మార్కులతో స్టేట్ ర్యాంకు



చింతకాని:లోకల్ గైడ్ : మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన బట్ట హారిక ఐ/శీ బట్ట (వెంకయ్య - లేటు) తల్లి మమత ముగ్గురు ఆడపిల్లలను కష్టపడుతూ చదివిస్తూ..ఈరోజు మొదటి కుమార్తె ఇంటర్మీడియట్ ఫలితాలలో.. బైపీసీ లో 1000 మార్కులకు 992 మార్కులు సాధించి రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. హారిక ఐదవ తరగతి నుంచి లచ్చగూడెం కస్తూరిబాయ్ హాస్టల్లో విద్యాభ్యాసం అభ్యసిస్తుంది. ఆదివారం ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో 992/1000 స్టేట్ ర్యాంక్ సాధించింది.ఇంతటి ప్రతిభ కనపరిచిన హారిక కి బంధువులు స్నేహితులు, జగన్నాధపురం .గ్రామ ప్రజలు,అధ్యాపక బృందం తదితరులు అభినందనలు తెలియజేశారు.

## గూడూరు ని నియోజకవర్గంగా ప్రకటించాలి

కలెక్టర్ కి వినతిపత్రం జేఏసీ నాయకులు



లోకల్ గైడ్ తెలంగాణ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గంగారం,కొత్తగూడా కేసముద్రం,గూడూరు మండలాలను కలిపి పాత తాలూకా అయిన గూడూరు కేంద్రంగా నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని గూడూరు నియోజకవర్గ సాధన సమితి యువజన జేఏసీ నాయకులు సోమవారం రోజు గ్రీవెన్స్ సెల్ లో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యువజన జేఏసీ గౌరవ సలహాదారులు. వాంకుడోత్ కటార్ సింగ్ నాయక్ మాట్లాడుతూ.... గూడూరు నియోజకవర్గం ఏర్పాటు కావడానికి అన్ని సౌకర్యాలు ఉన్నాయని పాత తాలూకా అయిన గూడూరు నియోజకవర్గంగా కొత్తగూడ గంగారం కేసముద్రం మండలాలను కలుపుకొని గూడూరు ను నియోజకవర్గంగా చేయాలని వారు జిల్లా కలెక్టర్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గూడూరు ను నియోజకవర్గం చేసే దిశగా దశలవారీగా యువజన జేఏసీ పక్షాన కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యువజన జేఏసీ నాయకులు. ఎండి రహీం పాషా భూక్యా సురేష్ నాయక్ బానోత్ సునీల్ నాయక్ గోలి డానియల్. కుమార్,అశోక్, అరవింద్,మధు నాయక్,తదితరులు పాల్గొన్నారు

## రిపోర్టర్ సృజన్ పరామర్శించిన ఆర్థిక సహాయం అందించిన

డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్



లోకల్ గైడ్ ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా :డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన ఏబీఎన్ రిపోర్టర్ సృజన్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసి, ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన డీఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ ....ఈ సందర్భంగా సృజన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మానవత్వాన్ని చాటుతూ, డాక్టర్ వివేక్ ఆర్థిక సహాయం అందించారు.ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టులకు తోడుగా నిలవడం సామాజిక బాధ్యత అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఇలాంటి సందర్భాల్లో సహకారం అందించాలని పిలుపునిచ్చారు.లిత్వరగా కోలుకోవాలి సృజన్ మీకు మేమంతా అండగా ఉన్నాం అని వివేక్ తెలిపారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గూగులోతు సూర్య ప్రకాష్,జవహర్ లాల్,దేవేందర్,శివ వర్మ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు......

# మియాపూర్ డివిజన్‌లో ప్రజల కష్టాలు..ఇక చర్యలు ఎప్పుడు?




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ డివిజన్-108 పరిధిలో ప్రజలు తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌ఎంటి నుండి జేపీ నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ప్రతి గురువారం నిర్వహించే వారాంత మార్కెట్ కారణంగా భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. దీంతో ప్రజలు గంటల తరబడి రోడ్లపై నిలిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రత్యేకంగా విశ్వనాథ్ గార్డెన్ సమీపంలో ఫంక్షన్ జరిగే సందర్భాలలో ట్రాఫిక్ పూర్తిగా నియంత్రణ తప్పుతోంది. ఈ పరిస్థితులలో అత్యవసర సేవలకు కూడా తీవ్ర ఆటంకం కలుగుతూ, ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా, ఫుట్‌పాత్‌లపై అక్రమ ఆక్రమణలు పెరిగిపోవడంతో పాదచారులు రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది ప్రమాదకరంగా మారిందని వారు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.వారాంత మార్కెట్‌ను తక్షణమే ప్రత్యామ్నాయ ప్రదేశానికి మార్చాలి, ట్రాఫిక్ నియంత్రణ కోసం కఠిన చర్యలు తీసుకోవాలి, ఫుట్‌పాత్‌లపై అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించాలి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్, జాజేరావు, శ్రీనివాస్, దర్గా శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మధిర రూరల్ పోలీస్ స్టేషన



మధిర“ లోకల్ గైడ్:రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలి : మధిర రూరల్ సిఐ మధురక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని మధిర రూరల్ సిఐ మధు అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం నుంచి 18వ తేదీ వరకు 'అరైవ్-అలైవ్' కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఈరోజు మధిర రూరల్ మండలం మాటూరు గ్రామలో అవగాహన కార్యక్రమం నిర్వహించి హెల్మెంట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెందుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు కూడా సరైన హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. - ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. భారీ వాహనాలు, నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎడమ వైపున, మిగిలినవి కుడి వైపున నడపాలన్నారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదని, వాహనాలపై రేడియస్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షిత ప్రయాణం చాల కీలకమని పేర్కొన్నారు. సురక్షితంగా రోడ్డు దాటడం కోసం పాఠశాలలు, పార్కుల దగ్గర రోడ్లపై “నెమ్మదిగా నడపండి“ అనే సైన్ బోర్డులను గమనించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఎస్సై లక్ష్మి భార్గవి, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి అండర్ రైల్వే బ్రిడ్జి వద్ద ట్రాఫిక్‌కు కారణమైన లక్కీ వైన్ షాప్‌పై చర్యలు

-తీసుకోవాలని వాహనదారులు, ప్రయాణికుల డిమాండ్

-అవేదన వ్యక్తం చేస్తున్న వాహనదారులు, ప్రయాణికులు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి అండర్ రైల్వే బ్రిడ్జి సమీపంలో ఉన్న లక్కీ వైన్ మాల్ (చివాస్ వైన్ మాల్) దుకాణం కారణంగా ప్రతిరోజూ భారీగా ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్నాయని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి వరకు ఈ ప్రాంతంలో వాహన రద్దీ అమాంతం పెరిగిపోతూ, రోడ్డు మొత్తం బైక్‌లు, కార్లు నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైన్ షాప్ వద్దకు వచ్చే వినియోగదారులు రోడ్డు మీదే వాహనాలను పార్క్ చేయడం, దుకాణం ముందు గుమికూడడం వల్ల ట్రాఫిక్ పూర్తిగా స్థంభించే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ముఖ్యంగా అండర్ బ్రిడ్జి మార్గంలో వెళ్లే వాహనదారులు, ఉద్యోగులు, విద్యార్థులు, అత్యవసర సేవలు పొందాల్సిన వారు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రాఫిక్ క్లియర్ చేయడానికి సరైన నియంత్రణ చర్యలు లేకపోవడం వల్ల పరిస్థితి రోజురోజుకు మరింత విషమంగా మారుతోంది. స్థానికులు పలుమార్లు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. వైన్ షాప్ ముందు అనధికార పార్కింగ్‌ను పూర్తిగా నిషేధించాలి. అవసరమైతే దుకాణాన్ని ఇతర ప్రదేశానికి మార్చాలి. ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణను పెంచాలి. శేరిలింగంపల్లి ప్రజలు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ శాఖ తక్షణమే స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నా ప్రయాణికులు.

## ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు, నూతన దేవాలయ నిర్మాణానికి

-సంపూర్ణ సహకారం..ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఆలయాలు మనసుకు శాంతి, ఆత్మకు ఆహ్లాదం అందిస్తూ జీవనానికి దారి చూపే పవిత్ర ప్రదేశాలని పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని నవ్య రోడ్డులో శ్రీ అష్టలక్ష్మి సమేత శ్రీమన్నారాయణ ఆలయ నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం వేద పండితుల సమక్షంలో భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నూతన దేవాలయ నిర్మాణానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, సీనియర్ నాయకులు గోపాల్, ఉపేందర్ రెడ్డి, బాలరాజు, తల్లారి రాములు, దాసు యాదవ్, తుమ్మల ప్రతాప్ రెడ్డి, యువ నాయకులు రుశ్వంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ సర్కిల్-48లో ప్రజావాణి-7 ఫిర్యాదులు స్వీకరణ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ సర్కిల్-48 పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం 7 ఫిర్యాదులు స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. విభాగాల వారీగా అందిన ఫిర్యాదుల వివరాలు ఇలా ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన 2 ఫిర్యాదులు, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన 4 ఫిర్యాదులు, యూబీడీ (యుబిడి) విభాగానికి సంబంధించిన 1 ఫిర్యాదు అందాయి. రెవెన్యూ, (యుసిడి), ఎలక్ట్రికల్ విభాగాలకు ఎటువంటి ఫిర్యాదులు అందలేదు. అలాగే హెల్త్ అండ్ సానిటేషన్ విభాగానికి కూడా ఫిర్యాదులు నమోదు కాలేదు. అందిన ఫిర్యాదులను సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పంపించి, వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజావాణి వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువవుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారంపై దృష్టి సారించారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి..... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నేడు (మంగళవారం) ఉదయం 9-00 గంటలకు అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అలంకరణ

ఉదయం 10-30 గంటలకు శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జయంతి సభ కార్యక్రమం

ఖమ్మం, ఏప్రిల్ - 13:లోకల్ గైడ్ :భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు (మంగళవారం) ఉదయం 9-00 గంటలకు ఖమ్మం అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అలంకరణ, ఉదయం 10-30 గంటలకు శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించు జయంతి సభ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం

జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్





నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (లోకల్ గైడ్) సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## ఆళ్ల వెంకటరెడ్డి గారికి మేయర్ నీరజ శ్రద్ధాంజలి



ఖమ్మం, ఏప్రిల్ 13:లోకల్ గైడ్ :కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆళ్ల అంజి రెడ్డి గారి తండ్రి ఆళ్ల వెంకటరెడ్డి గారు ఈరోజు పరమపదించారు. ఈ విషాద వార్త తెలిసిన నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ అగ్రహారం లోని వారి నివాసానికి చేరుకుని, ఆళ్ల వెంకటరెడ్డి గారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మేయర్ నీరజ ఆళ్ల అంజి రెడ్డి, ఆళ్ల శశి రెడ్డి గార్లను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు ఆమె తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మరియు ఇతర నాయకులు కూడా పాల్గొని, మృతుడికి నివాళులు అర్పించారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (లోకల్ గైడ్)ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి



వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ వసతి గృహాలను నిరంతరం తనిఖీ చేయాలని తెలిపారు. అలాగే, ముఖ్యమంత్రి బాసర పర్యటనను విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులను అభినందించారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించినందుకు సంబంధిత అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డా.మాతా శ్రీ జానకమ్మ సోషల్ యాక్టివిటిస్ట్ న్యాయవాది హక్కుల పోరాట యోధురాలకు వేటూరి సుందర రామమూర్తి

జాతీయ ఐకాన్ అవార్డు-2026 ను అవార్డు ప్రధానం చేశారు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 13 ( లోకల్ గైడ్ ప్రతినిధి)రవీంద్ర భారతిలో అబిలాషా హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ డాక్టర్ ఎ.ఎస్. ఎస్ సరోజనమ్మ ఫౌండర్ & ప్రెసిడెంట్ అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డా. మాతా శ్రీ జానకమ్మ సోషల్ యాక్టివిటిస్ట్ ప్రముఖన్యాయవాది జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ట్రాన్స్ జెండర్ హక్కుల పోరాట యోధురాలు సంఘ సేవకురాలుకు వేటూరి సుందర్ రామ్మూర్తి జాతీయ ఐకాన్ అవార్డు 2026 ను ఆమెకు అందజేశారు. శాలువుతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. డా. జానకమ్మ మాట్లాడుతూ వేటూరి సుందర్ రామ్మూర్తి అంత గొప్ప వ్యక్తి సాహితివేత్త ఎన్నో వేల పాటలు చిత్ర సీమకు అందించిన వారి పేరు మీద ఉన్న అవార్డు అందుకోవటం చాలా సంతోషదాయకంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు ఈ వేదిక మీద ఎన్నో అవార్డులు పొందిన ఈ అవార్డు నా జీవితంలో మర్చిపోలేని మైలురాయిలుగా మిగిలిపోతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. నేను గ్రామాల్లో నివసించే ప్రజలలో మూఢనమ్మకాలు విశ్వాసాల మీద వారికి చైతన్యం చేసే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేబడుతూ సాంఘిక సంక్షేమ సేవలలో నిరుపేద విద్యార్థులకు నిరుపేద వికలాంగులు దివ్యాంగులకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తూ చేదోడుగా ఉంటూ నేను చేసిన సేవలను గుర్తించి సరోజినమ్మ ఫౌండేషన్ వారు అవార్డు నాకు అందజేశారని వారు తెలిపారు. ఈ అవార్డు అందుకోవటం వలన నా బాధ్యత మరింత పెరిగిందని సమాజానికి మరెన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ నిరంతరం శ్రమిస్తానని వారు అన్నారు. అబిలాషా హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు సాహితీ రంగంలో విశేష సేవలను అందిస్తున్నందుకు అభినందిస్తూ అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారు వేటూరి సుందర రామమూర్తి పురస్కార్ అవార్డ్ -2026తో సత్కరిస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరారుసందర్భంగా సభలో పాల్గొన్న వక్తలు ప్రముఖులు బంధుమిత్రులు స్నేహితులు అవార్డు గ్రహీత జానకమ్మకి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ ఆర్గనైజర్ జానకమ్మ కళాకారులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించి ప్రభంజనం సృష్టించిన విద్యాసంస్థ "ఇన్స్పైర్"

ఇన్స్పైర్ జూనియర్ కాలేజ్ ఛైర్మన్ తీగల భరత్ గౌడ్....వెల్లడి






ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్(లోకల్ గైడ్ న్యూస్):ఇంటర్మీడియట్ ఫలితాలలో ఇన్స్పైర్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడం తో హర్షం వ్యక్తం చేస్తూనట్లు కళాశాల ఛైర్మన్ తీగల భరత్ గౌడ్ తెలిపారు. ఈ గొప్ప విజయం ఫ్యాకల్టీ, మేనేజ్‌మెంట్, విద్యార్థుల సమిష్టి కృషి ఫలితమని పేర్కొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎం పి సి లో తీగల సాయి శ్రేష్ఠిత 997/1000, నిశిత 988/1000, సాయి ప్రియ 987/1000 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో పోతరావేని అమూల్య 467/470, తంగళ్లపల్లి భవ్య 462/470 మార్కులు సాధించగా, బైపిసి విభాగంలో అర్చన 427/440, షన్మయి 426/440 మార్కులు సాధించారు. సి ఈ సి విభాగంలో కస్తూరి, వైశాలి, శ్రీజ ఇద్దరూ 483/500 మార్కులు సాధించారు. ఒకే సంవత్సరంలో సమర్థవంతమైన శిక్షణా విధానాలు, వ్యక్తిగత మార్గదర్శకత్వం విద్యార్థుల అంకితభావం వల్ల ఈ గొప్ప ఫలితాలు సాధ్యమయ్యాయి అన్నారు. ఇది ఇన్స్పైర్ అకాడమీకి గర్వకారణశీ అని తెలిపారు. కళాశాల యాజమాన్యం అండ్ సభ్యులు ప్రిన్సిపాల్ సుంకరి శ్రీరాంరెడ్డి, తీగల రాజ్ కుమార్, కోటిచింతల మమత, లాడే శివ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ విజయం మా ప్రయాణానికి బలమైన పునాది. భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ ఫలితాలతో ఇన్స్పైర్ కుటుంబం మరింత సంచలనం సృష్టిస్తుంది అని తెలియజేశారు.

## రేపు ,వాడ వాడల, అంబేద్కర్ గారి జయంతి ఘనంగా జరుపుకుందాం

మేకల రమేష్




మధిర :లోకల్ గైడ్ :భారతరత్న, రాజ్యాంగ నిర్మాత ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతిని రేపు మధిర నియోజకవర్గంలో ఉన్న 145 పంచాయతీల్లో మరియు ప్రతి వాడలో అంబేద్కర్ గారి జయంతి ఘనంగా నిర్వహించుకుందామని, నవ శకం ఫౌండర్ ,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల రమేష్ అన్నారు, అదేవిధంగా రేపు ఉదయం 11 గంటలకు మదిర,పట్టణంలో గల, అంబేద్కర్ సర్కిల్ లో ఉన్న అంబేద్కర్ గారి విగ్రహం వద్ద,జయంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, కావున నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల నవ శకం బాధ్యులు ,మరియు నియోజకవర్గంలో ఉన్న అంబేద్కర్ వాదులు, మరియు వివిధ హోదాలలో ఉన్న గౌరవ పెద్దలు, అందరూ దయచేసి పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము, అని ఆయన అన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో, ఎర్రుపాలెం మధిర ,బోనకల్లు ,చింతకాని, ముదిగొండ ,అన్ని మండల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి.



నారాయణపేట ఏప్రిల్ 13:లోకల్ గైడ్ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను అదనపు కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న అదనపు కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 48ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ.రామచందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

డిఫెన్స్ కౌన్సెల్ కే . లక్ష్మి పతి గౌడ్



నారాయణపేట ఏప్రిల్ 13:లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వుమన్ డెవలప్మెంట్ సెంటర్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బి.ఆర్.అంబేద్కర్ అమూల్యమైన సూక్తులతో మహనీయుడిని స్మరించుకుందాం అంటూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి సదస్సును ప్రారంభించారు .యావత్ భారతావనికి అందించిన విలువైన సేవలను స్మరించుకుంటు అంబేద్కర్ చెప్పిన విలువైన సూక్తులనూ తెలియపరిచారు. భారతదేశ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో వారిలో ఒక ప్రసిద్ధ పేరు భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ ఒకరని , ఈ గొప్ప భారతీయ దేశభక్తుని పేరు చరిత్ర పుటలలో ప్రతి భారతీయుని హృదయంలో ఎల్లప్పుడూ సజీవంగా ఉంటుందని తెలిపారు . స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగ పని చేసి లిఖిత రాజ్యాంగ రూప కర్తగా, రాజకీయవేత్త, న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త,సంఘ సంస్కర్త. ఇంకా, దళిత బౌద్ధ ఉద్యమానికి చోదక శక్తి అంబేద్కర్ అని, అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని అతని ఆశయాలను మనమందరం పాటిస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ సదస్సులో హాజరైన ప్రజలకు బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, వరకట్న వేదింపులు, పోక్సో చట్టాలు, ఫండమెంటల్ రైట్స్, ప్రాథమిక హక్కులు, లోక్ అదాలత్ లో ఉచిత న్యాయం, ఉచిత అడ్వకేట్ పొందడం, పబ్లిక్ రిలేవెంట్ ఇంటిమేషన్ రైట్స్ మరియు సమానత్వము హక్కు, చట్టాల గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్స్ హాజమ్మ, వుమన్ డెవలప్మెంట్ సెంటర్ టీచర్ మహాదేవి , వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ రెడ్డి, వుమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నరసింహ , వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రక్తపు చారలు లేని రోడ్లే లక్ష్యం కావాలి

పేట సీఐ శివశంకర్.




నారాయణపేట ఏప్రిల్ 13:లోకల్ గైడ్ :రోడ్డు ప్రమాదాలు నివారించి రక్తపు చారలు లేని రహదారులు లక్ష్యం కావాలని నారాయణపేట సి ఐ శివశంకర్ అన్నారు. సోమవారంఅరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు,రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేశారు. రోడ్డు భద్రత నియమాలు పాటిం చాలని గ్రామ సభలలో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ కార్యక్రమం 4వ దశలో భాగంగా నారాయణ. పేట టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో,నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సభ నిర్వహించి అందులో గ్రామ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజల, రిటైర్డ్ ఉద్యోగులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లతో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవా లని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరంగా అవగా హన కల్పించమనీ తెలి పారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామ కమిటీలు రోడ్డు ప్రమాదాలను కట్టడి చేయడానికి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించ డం జరిగిందని తెలిపారు. రక్తపు చారలు లేని రోడ్లే లక్ష్యంగా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని అదేవిధంగా ప్రతి ఒక్కరు డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నునివారించాలంటే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియ మాలు పాటించాలని హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, మద్యం తాగి వాహనం నడపకూడదని, వేగ పరిమితులు పాటించా లని సూచించారు. అదేవిధం గా గ్రామంలో రోడ్డు భద్రతపై నిరంతరం పర్యవేక్షణ జరపడానికి ప్రత్యేకంగా "రోడ్డు భద్రత కమిటీ"ని ఏర్పాటు చేశాము అన్నారు. ఈ కమిటీ గ్రామస్థులతో కలిసి రోడ్డు నియమాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమం చివరలో గ్రామ ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, సర్పంచ్ లు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు ఇతర ప్రజలు పాల్గొన్నారు.

## 50 లక్షల నిధులతో వంతెన నిర్మాణానికి భూమి పూజ



నారాయణపేట ఏప్రిల్ 13:లోకల్ గైడ్ :మాగనూరు మండలం తాళంకేరి నేరడగం దొడ్డి గ్రామాల మధ్యన ఉన్న బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలతో 50 లక్షల నిధులతో వంతెన నిర్మాణానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక చివర్లో ఉన్న గ్రామాలకు మంత్రి బ్రిడ్జి నిర్మిస్తున్నందుకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ. శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కట్ట. సూరయ్య , మండల కాంగ్రెస్ పార్టీ నేత శివరాం రెడ్డి, నేరడగం దొడ్డి సర్పంచ్ వెంకటేష్, , ఉపసర్పంచ్ కాజా, తలంకేరి సర్పంచ్ శ్రీమతి పోలమ్మ& నర్సింలు, ఉప సర్పంచ్ శ్యామ్, వర్క్ రు సర్పంచ్. లక్ష్మప్ప, దొడ్డి సలీం , రాజు, బసవరాజ్, రామకృష్ణ, కాంట్రాక్టర్ నాగిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, ఏప్రిల్ -13:లోకల్ గైడ్ :ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన ప్రజలు గ్రామంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన స్థలం ఆక్రమణకు గురైందని, సంరక్షించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్, మండల విద్యాశాఖ అధికారికి రాస్తు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన బి. స్వప్న తనకు మతి స్థిమితం సరిగ్గా ఉండదని, సదరం సర్టిఫికెట్ ఉందని, తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డిఓ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఎం.దేవేంద్రరావు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు ద్వారా రాపల్లిలో క్రయం పొందిన వ్యవసాయ భూమిని నకిలీ సాధా బైనామా ద్వారా మంజుల సునీల్ పేరున మార్పిడి చేసి పట్టా పాస్ పుస్తకము మంజూరు చేశారని, దానిని రద్దుచేసి తన పేరు మీద పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓ కు రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొణిజెర్ల మండలం గుబ్బగుర్తి గ్రామ పంచాయతీ వాసులు పెద్దమ్మ తల్లి దేవాలయం స్థలాన్ని కొంతమంది ఆక్రమణ చేస్తున్నారని దానిని సర్వే చేయించి భవిష్యత్తులో ఎటువంటి ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ వెంటనే ఆర్డిఓ ద్వారా విచారణ చేయించి వారం రోజులలో రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## చందానగర్‌లో సరస్వతి విద్యా మందిర్‌లో నూతన మల్టీపర్పస్ హాల్ ప్రారంభం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్‌లో గల సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన మల్టీపర్పస్ హాల్‌ను పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ గా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, శ్రీ నార్నె శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్‌కు చెందిన లయన్ ఘట్టమనేని బాబు రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ..ఆధునిక విద్యా విధానంలో స్మార్ట్ బోర్డు



సాంకేతికతతో కూడిన తరగతి గదులు అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. సరస్వతి శిశుమందిరాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మల్టీపర్పస్ హాల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. హాల్ నిర్మాణానికి విరాళాలు అందించిన విజేత సూపర్ మార్కెట్ ఛైర్మన్ మానుకొండ జగన్మోహన్ రావు, యు.వి.రమణ మూర్తి, కోడే లీలావతి, కోడే గోపాలరావు, రావిపాటి స్వప్న, వలిగే పవన్ కుమార్ తదితర దాతలను ఘనంగా సన్మానించారు. అలాగే ఈ విద్యా సంవత్సరంలో సహకరించిన ఇతర దాతలను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, నాయకులు జనార్దన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పాఠశాల అధ్యక్షుడు వంగల్లు రామచంద్రారెడ్డి, ట్రెజరర్ జి.నాగభూషణరావు, ఉపాధ్యక్షుడు కె.సుదీప్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎం.నరేంద్ర ప్రసాద్, సభ్యుల, ధీరజ్ కుమార్, శ్రీపాల్ రెడ్డి, దుర్గా మహేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై ప్రజల్లో అవగాహన రావాలి- జిల్లేడు చౌదరి గూడెం మండల తహసీల్దార్ జగదీశ్వర్ .

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరుగవు - ఎస్సై విజయకుమార్.

వాహనాలు నడిచేటప్పుడు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి -లోకల్ గైడ్ దినపత్రిక సీఎండీ చిలకమర్రి రాంరెడ్డి.




జిల్లెడు చౌదరి గూడెం ( లోకల్ గైడ్ ): రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రజల్లో చైతన్యం రావాలని జిల్లెడు చౌదరి గూడెం మండలం తాసిల్దార్ జగదీశ్వర్ తెలిపారు. సోమవారం జిల్లెడు చౌదరి గూడెం, ఎలుకగూడెం గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక (99 రోజుల ) కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ఎస్సై విజయకుమార్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జగదీశ్వర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రజలు అవగాహన కల్పించుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన లేకపోతే ప్రమాదాలు జరిగి తమ కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదాలు ఉంటాయన్నారు. అందుకోసం వాహనం నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఒక చిన్న తప్పు పెద్ద ప్రమాదానికి దారి తీయవచ్చునన్నారు అదేవిధంగా ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ .... వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ వాహనాలపై సురక్షితంగా తమ గమ్య స్థానాలను చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తాను... డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ ను ఉపయోగించను... మద్యం సేవించి వాహనాల్ని నడపను... వేగ పరిమితులను తప్పక పాటిస్తాను... వాహనాన్ని నడిపేటప్పుడు సీటు బెల్టు లేదా హెల్మెట్ ను తప్పకుండా ధరిస్తానని... ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటిస్తానని.... ప్రజా ప్రతినిధులు యువకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లోకల్ గైడ్ దినపత్రిక సీఎం డి చిలకమర్రి రామిరెడ్డి మాట్లాడుతూ.....ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పక ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడంలాంటి నిర్లక్ష్యాల వల్ల ఎంతోమంది ప్రమాదాల మారినబడి ప్రాణాలను సైతం కోల్పోతున్నారన్నారు. దీనివల్ల వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాన దారులు ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించి ప్రయాణాలు కొనసాగితే ఎలాంటి ప్రమాదాలు జరగవని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లెడు గ్రామ సర్పంచ్ బేక్కం మౌనిక శశిధర్, ఎలుకగూడెం సర్పంచ్ చాకలి బందయ్య, పద్మారం మాజీ ఎంపీటీసీ దానిగల్ల రాములు, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు అంతటా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 ( లోకల్ గైడ్) రైతులు తమ పంటను తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని నియోజకవర్గం లో రైతాంగానికి సరిపడ మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. సోమవారం భైంసా పట్టణంలో బాలాజీ మార్కెట్ యాడ్ లో మక్క కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ ఆనందరావు పటేల్ గారు బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము గారు మాజీ మున్సిపల్ చైర్మన్ బాజనోల్ల గంగాధర్ గారు గౌజ సల్లి రమేష్ గారు కౌన్సిలర్ చర్ల సుభాష్ గారు చింత పండు మహేష్ గారు ప్రారంభించడం జరిగింది.. రైతుల పంటను పూర్తి స్థాయి లో ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు ముధోల్ తాలూకా ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ గారు తెలియజేయడం జరిగింది కొన్ని చోట్ల కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, అవసరమైన చోట్ల కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.. ఈ పాటికి సమస్య ను అధికారులకు, సంబంధిత మంత్రి కి తెలియజేయడం జరిగిందన్నారు.



## ఈ నెల 17 న జిల్లా వ్యాప్తంగా నిరసన విజయవంతం చేద్దాం

టి జి జె ఏ సి పిలుపు



నారాయణపేట ఏప్రిల్ 13లోకల్ గైడ్ :: ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 17న నిర్వహించే నల్ల బ్యాంకులతో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి జి జె ఏ సి నారాయణ పేట జిల్లా నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం టి జి జేఏసీ నారాయణపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా కేంద్రంలోని స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో జేఏసీ చైర్మన్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో భాగ స్వామి సంఘాల బాధ్యులు మాట్లాడుతూ 17వ తేదీన రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాలలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగ ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి పిఆర్సి, డిఏలు, పెండింగ్ బిల్లులు, హెల్త్ కార్డులు,రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు అనేకమైన ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసము ఉద్యమ బాట పట్టవలసి వచ్చిందని వారన్నారు. ప్రభుత్వము మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమును రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లనుపరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద మొత్తం లో ఉద్యమం నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సమావేశంలో జేఏసీ సెక్రెటరీ జనరల్ మొగులప్ప,అడిషనల్ సెక్రటరీ జనరల్ వై జనార్దన్ రెడ్డి, జేఏసీ కోచెర్మన్లు రెడ్డెప్ప, బాలాజీ,రామ్ రెడ్డి,లక్ష్మీకాంత్,రామ్ గోపాల్,సూర్యచంద్ర,అశోక్ గౌడ్ భాగస్వామ్య సంఘాల బాధ్యులు గజలప్ప, నారాయణ,అశోకు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఏప్రిల్ 16న మండల స్థాయిలో ప్రజా పాలన కార్యక్రమాలు గ్రామసభల తరహాలో నిర్వహణ

పీఎం రాహత్ పథకం ద్వారా ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు క్యాష్‌లెస్ చికిత్స

రాహ-వీర్ పథకం క్రింద గోల్డెన్ అవర్‌లో సహాయం చేసిన వారికి 25 వేలు బహుమతి

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఏప్రిల్- 13:లోకల్ గైడ్ :రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏప్రిల్ 16న మండల స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సభల తరహాలో నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచాలని, శానిటేషన్‌ను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని తెలిపారు. ఉపయోగంలో లేని పాత ఫర్నిచర్, స్క్రాప్ వాహనాలను తొలగించాలని, ఫీల్డ్ సందర్శనల్లో ఇవి కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 30 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, అక్కడే 50 శాతం కంటే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ బ్లాక్ స్పాట్లను యుద్ధ ప్రాతిపదికన సరి చేయాలని, అలాగే కొత్తగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.“రాహ-వీర్“, “పీఎం రాహత్“ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రాహ వీర్ పథకం ప్రకారం ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్చిన వారికి 25 వేల రూపాయలు బహుమతి లభిస్తుందని, పీఎం రాహత్ పథకం ప్రకారం ప్రమాద బాధితులకు ఆసుపత్రుల్లో లక్షన్నర వరకు క్యాష్‌లెస్ చికిత్స అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచి గోల్డెన్ అవర్‌ను సమర్థవంతంగా వినియోగించి ప్రాణాలను కాపాడాలని సూచించారు.ప్రైవేట్ పాఠశాల బస్సులు, వాహనాల ఫిట్‌నెస్, డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితిని తప్పని సరిగా పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆర్టీఓ ను ఆదేశించారు. రోడ్డు భద్రతపై గ్రామ సభలను నిర్వహించాలని,ముఖ్యంగా లారీ డ్రైవర్లు వంటి కమర్షియల్ డ్రైవర్లకు కంటి పరీక్ష శిబిరాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, ఇంచార్జ్ ఆర్టీఓ జె.ఎన్ శ్రీనివాస రావు, ఏఎంవిఐలు జి. దినేష్, జి. సుమలత, ఆర్టీఏ మెంబర్ జి.వెంకన్న, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్

## పందిళ్ళపల్లి ఎస్బిఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రాజశేఖర్



చింతకాని:లోకల్ గైడ్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రాజశేఖర్ సూచించారు. సోమవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సాదీఐ) పందిళ్ళపల్లి నూతన బ్రాంచ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జీవితంలో పొదుపు అనేది చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరు తమ ఆర్థిక అవసరాలు నిమిత్తం బ్యాంకుల్లో పొదుపు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఖాతాదారులు బ్యాంకుల్లో పొదుపు చేయడంతో పాటు, తమ అవసరాలకు అనుగుణంగా రుణం తీసుకుని సకాలంలో ఆ రుణాలు చెల్లించినప్పుడు బ్యాంకులు సమర్థవంతంగా పని చేస్తాయన్నారు. పందిళ్ళపల్లి గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్బిఐ సేవలను చింతకాని మండల ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల ఆర్థిక అవసరాల నిమిత్తం ఎస్బిఐ బ్యాంకు ఎన్నో వినూత్న పథకాలను ప్రజలకు అందుబాటులో ఉంచిందన్నారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, బ్యాంకు మేనేజర్ నిషార్, చీఫ్ మేనేజర్లు ఫయాద్, రాంబ్రహ్మం, శ్రీలక్ష్మి , క్యాషియర్ హాఫీజ్ భాష, గాంధీనగర్ గ్రామ సర్పంచ్ ఓర్సు వీరభద్రం, బొప్పారం గ్రామ సర్పంచ్ ఎస్.కె రహమతుల్లా, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగం రాంబాబు, కాంగ్రెస్ నాయకులు ఆనం ప్రభాకర్ రెడ్డి, బందెల నాగార్జున, కంచం కోటేశ్వరరావు, గాదె రామారావు, వంగూరి రమేష్, ఇనుకుళ్ళ నాగ సూరారెడ్డి, దేవరపల్లి సుధాకర్ రెడ్డి, కిలారు వెంకటేశ్వర్ రెడ్డి, కొమ్మినేని నాగేశ్వరరావు, గుండా సత్యనారాయణ, సిపిఎం నాయకులు వత్సవాయి జానకి రాములు, బిఆర్ఎస్ నాయకులు మేకల ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణమే అందరికీ శ్రేయస్కరం” ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్13(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ‘ప్రజాపాలనప్రగతి ప్రణాళిక’ 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ‘అరైవ్ అలైవ్’ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల పరిధిలోని ప్రజలకు సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ, సురక్షిత ప్రయాణమే అందరికీ శ్రేయస్కరమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఎంతో ప్రభావవంతంగా ఉన్నాయని అభినందించారు. నిర్లక్ష్యం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రాణాలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని, విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ప్రధానంగా నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లనే జరుగుతున్నాయని చెప్పారు. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు కమిషనరేట్ పరిధిలో గ్రామ సభలు, “నో హెల్మెట్ నో వెహికల్ ఎంట్రీ” అమలు, సినిమా థియేటర్లలో షార్ట్ ఫిల్మ్స్ ప్రదర్శన, ప్రత్యేక అవగాహన వాహనాల ద్వారా ప్రచారం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని, నిద్రలేమితో వాహనం నడపవద్దని, ప్రతి ఒక్కరూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే బాధ్యతతో డ్రైవింగ్ చేయాలని పిలుపునిచ్చారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ,జిల్లాలో రోడ్డు భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలో రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి నెల సమావేశాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో “నో హెల్మెట్ నో ఎంట్రీ” అమలు మంచి పరిణామమని, దీనిని విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. ఇంటింటా సర్వే ద్వారా ద్విచక్ర వాహనదారులందరికీ హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్డు భద్రత మన చేతుల్లోనే ఉందని, ఒక ప్రమాదం జీవితాన్ని పూర్తిగా మార్చివేస్తుందని హెచ్చరించారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ, వేగంగా ప్రయాణించడం ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు. ముందస్తుగా ప్రణాళిక చేసుకుని ప్రయాణిస్తే సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని సూచించారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడడం కంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం మేలని పేర్కొన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, గ్రామసభల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్నామని తెలిపారు.కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, ‘అరైవ్ అలైవ్’



కార్యక్రమం ద్వారా సురక్షిత ప్రయాణంపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం అభినందనీయమన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించి, లైసెన్స్, వాహన పత్రాలు, హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు.కార్యక్రమంలో రోడ్డు భద్రతపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ రూపొందించిన “వేగం కన్నా ప్రాణం మిన్న” వీడియో గీతం ప్రదర్శించగా, ప్రమాదాల తీవ్రతను కళ్లకు కట్టినట్లు చూపించి అందరినీ ఆలోచింపజేసింది.కాకతీయ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఫ్లాష్ మాబ్, స్కిట్స్,పోలీసుల కళాజాతా, తెలంగాణ సాంస్కృతిక సారథి సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. హెల్మెట్ లేకుండా, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులు చేసిన నాటికలు చైతన్యం కలిగించాయి. పోలీసులు, యువత కలిసి ప్రదర్శించిన అవగాహన కార్యక్రమాలు రోడ్డు భద్రతపై కనువిప్పు కలిగించాయి.అనంతరం దీర్ఘకాలంగా ఎలాంటి ప్రమాదాలు లేకుండా సురక్షితంగా డ్రైవింగ్ నిర్వహించిన ఉద్యోగులను, ట్రాఫిక్‌లో ఉత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందినిఅరైవ్ అలైవ్ చాంపియన్లుగా ఘనంగా శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు అంతకుముందు పోలీసు, రవాణా శాఖల ఆధ్వర్యంలో కాళోజి కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లలో రోడ్డు భద్రతపై ప్రదర్శించిన ఎగ్జిబిట్లను ఎమ్మెల్సీ, పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్లు సందర్శించి తిలకించారు.ఈ కార్యక్రమంలో డిసిపి లు ధార కవిత, అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, రవి, అదనపు డిసిపి ప్రభాకరరావు, పోలీస్, రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కళాశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

## ఆసక్తి ఉన్న యువత ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (లోకల్ గైడ్): కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ‘ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం‘ మూడో దశలో జిల్లాలోని అర్హులైన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. యువతకు తమ నైపుణ్యాలు పెంపుదల చేసుకునేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. ఈ ఇంటర్న్‌షిప్ 6 నుండి 12 నెలల వరకు ఉంటుందని అన్నారు. ఇందులో ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం (స్టైఫండ్), ఒకసారి అదనంగా ఇచ్చే ప్రోత్సాహకం (గ్రాంట్) 6 వేల రూపాయలు అందుతాయని వివరించారు. దీంతోపాటు అభ్యర్థులకు పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం సురక్ష బీమా యోజన వంటి పథకాల కింద ఉచిత బీమా సౌకర్యం కల్పించబడుతుందని వివరించారు. 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్హత: 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, పిజి చదివిన, చివరి సంవత్సరం చదువుతున్న వారు అర్హులని అన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం 12 లక్షలకు మించరాదని చెప్పారు. అర్హులైన అభ్యర్థులు తమ మొబైల్ నంబర్, ఆధార్, ఇతర విద్యార్హత పాత్రలు, ఫోటోలతో, ాతీఅఎవ ఎఱఅఱర్‌వతీ ఱత్‌వతీఅంష్త్రఱజూ ం౹ష్త్రవఎవ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చునని వివరించారు. అభ్యర్థులు గరిష్టంగా మూడు ఇంటర్న్‌షిప్ ఆప్షన్లను ఎంచుకునే అవకాశం ఉందని తెలిపారు. మరింత సమాచారం కోసం కలెక్టరేట్ లోని జిల్లా పరిశ్రమల కార్యాలయం, లేదా టోల్-ఫ్రీ నంబర్ 1800 11 6090 ని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.

## నిర్మల్ జిల్లా పోలీస్ మీ పోలీస్

జిల్లా వ్యాప్తంగా మొదలైన “అరైవ్ అలైవ్” కార్యక్రమం రోడ్ సేఫ్టీపై భారీ అవగాహన కార్యక్రమాలు

ప్రతీ గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటు

రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

ప్రమాదాల తగ్గింపునకు తారక మంత్రం డిఫెన్సివ్ డ్రైవింగ్

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్




నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (లోకల్ గైడ్): రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ, రవాణా శాఖ లు సంయుక్తంగా “అరైవ్ అలైవ్” పేరిట జిల్లా వ్యాప్తంగా ఈరోజు నుండి వారం రోజుల పాటు (ఏప్రిల్ 13 నుండి 18 వరకు) రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడుతాయి. ఇందులో భాగంగా ఈరోజు సారంగాపూర్ మండలం ధని గ్రామంలోఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ “అరైవ్ అలైవ్” కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు, రక్షణాత్మక డ్రైవింగ్ (డిఫెన్సివ్ డ్రైవింగ్) నియమాలు, అలాగే హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత గురించి పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించి, రోడ్డు భద్రతకు సంబంధించి బ్రోచర్ లు విడుదల చేయడం జరిగింది. దీంతో పాటు జిల్లాలోని ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల పరిధిలోని గ్రామాల్లో, గ్రామ సభలను నిర్వహించి గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామాల్లోని కమిటీ సభ్యులతో రహదారి భద్రతపై ప్రమాణం చేయించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, వేగ పరిమితులను పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,ఐపీఎస్ మాట్లాడుతూ... ప్రమాదాల తగ్గింపునకు తారక మంత్రం డిఫెన్సివ్ డ్రైవింగ్ అని,ఈ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలు పాటించడం వలన చాలా వరకు రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని, ఎవరు కూడా ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అంతేకాకుండా మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవ్ చేయరాదని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ఈ రోడ్డు భద్రత అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్, ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, రవాణా శాఖ అధికారి మహేందర్, తహసీల్దార్ సంధ్యా రాణి,ఎం.పి.డి.ఓ లక్ష్మీ కాంత్ రావు, ఏ.ఎం.సి చైర్మన్ అబ్దుల్ హదీ,ఇన్స్పెక్టర్ కృష్ణ,ఎస్ఐ శ్రీకాంత్, రవాణా శాఖ అధికారులు సర్పంచ్ పోతన్న, ఉప సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## మందిపల్లిలో వైద్య శిబిరం విజయవంతం



మాగనూర్ ఏప్రిల్ 13:లోకల్ గైడ్ :: మాగనూర్ మండలం మందిపల్లి గ్రామంలోనీ రైతు వేదికలో సోమవారం నిర్వహించిన వైద్య శిభిరం విజయవంతం అయింది.ఈ శుభిరంలో మాగనూర్ మండల గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ తేజారాణి నాలుగు గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొని రోగులకు బిపి షుగర్ దగ్గు దమ్ము టిబి మొదలగు వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి,వార్డు సభ్యులు,ఆశా వర్కర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులకు టాయిలెట్స్, త్రాగునీటి వసతిని కల్పించాలి - రంగారెడ్డి జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులకు టాయిలెట్స్, త్రాగునీటి సౌకర్యాలను కల్పించాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సోమవారం శంషాబాద్ మండలంలో ఓ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని కార్యాలయాలలో మరుగుదొడ్ల నిర్మాణం కొరకు, సుమారు 500 ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్.వో వాటర్ ప్యూరిఫైయర్స్ కూడా ఏర్పాటు కోసం విన్నవించారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో మరుగుదొడ్ల నిర్వహణ చేపడతామని ఈ సందర్భంగా ఎంపీ హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎంపి సూచనలతో వెటర్నరీ క్లినిక్ కి కావాల్సిన మౌలిక సదుపాయాలు, ( వస్తు సామాగ్రి ) త్రాగునీరు వంటి సౌకర్యాలు చేపడతామని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు సూరజ్ కుమార్ పట్నాయక్, చీఫ్ జనరల్ మేనేజర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పి కైలాష్ కాంత్ తెలిపారు. తదుపరి జిల్లా గెజిటెడ్ అధికారుల రంగారెడ్డి డైరీని ఎంపీ కి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కె రామారావు, శ్రీనివాస్ కుమార్ నోరి, శాంతి శ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సెంట్రల్ ఉమెన్స్ వింగ్ ట్రెజరర్ జి.శాంతి, జిల్లా సంక్షేమ అధికారి పి.శ్రీలత, వికలాంగుల పునరావాస కేంద్ర ప్రతినిధి రమేష్ బిక్షపమ్మ, జ్ఞానేశ్వరి,సుగుణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## దుద్దేడ పరీక్షా కేంద్రం ఆకస్మిక తనిఖీ

ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 13: కొండపాక మండలం దుద్దేడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 14న ప్రారంభమైన ఎస్ఎస్‌సీ2026 పరీక్షలు బోర్డు మార్గదర్శకాల మేరకు ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. మిగిలిన పరీక్షలను కూడా ఇదే విధంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఏప్రిల్ 15, 16 తేదీల్లో నిర్వహించనున్న లాంగ్వేజ్1, లాంగ్వేజ్2 పరీక్షలతో పరీక్షలు ముగియనున్నందున, అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని విద్యాశాఖ సిబ్బందిని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన నిబంధనలు అమలు చేయాలని, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌ల వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పూర్తిగా నిషేధించాలని పేర్కొన్నారు.



విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, పరీక్షా గదుల్లో పుస్తకాలు, చార్ట్‌లు లేకుండా పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు.అదేవిధంగా ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# పాతర్లపాడు గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డు భద్రత కమిటీ




చింతకాని: 'లోకల్ గైడ్ :మండలం పాతర్లపాడు గ్రామపంచాయతీలో సర్పంచు లక్ష్మి అధ్యక్షతన రోడ్డు భద్రత కమిటీని 9 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ, గ్రామ పెద్దలు, రైతులు ఆత్మ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ప్రత్యక్ష పోరాటం: హరీశ్ రావు హెచ్చరిక



సిద్దిపేట జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ తెలంగాణ ఏప్రిల్ 13:సోమవారం సిద్దిపేట పట్టణంలోని విద్యుత్ డీఈ కార్యాలయంలో తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన సంఘీభావం ప్రకటించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చితేనే అది ప్రజాపాలన ప్రభుత్వమవుతుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తుగ్లక్, రాక్షస పాలన సాగిస్తోందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల వారికి ఇచ్చిన హామీలను రెండున్నరేళ్లలో కూడా నెరవేర్చలేదని ఆరోపించారు.గతంలో కే. చంద్రశేఖర్ రావు ప్రభుత్వంలో 26 వేల మందిని ఆర్టిజన్లుగా గుర్తించి మంచి వేతనాలు అందించామని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 27 వేల మంది ఆర్టిజన్ ఉద్యోగులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాదయాత్రలో ఎన్నో హామీలు ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మర్చిపోయారని ఎద్దేవా చేశారు. ప్రజాభవన్‌కు పిలిచి సమస్యలు వినేందుకు కూడా సమయం లేదా అని ప్రశ్నించారు.థర్డ్ డిస్కం పేరిట వేల కోట్ల అప్పులు తీసుకుని కమిషన్లు దండుకునే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తూ, అప్పులుకమీషన్లపై ఉన్న ప్రేమ ఉద్యోగులపై ఎందుకు లేదని ప్రశ్నించారు. విద్యుత్ సరఫరా 24 గంటలు ఇస్తున్నామని చెప్పినా వాస్తవానికి సరిగా అందడం లేదని అన్నారు.ఉద్యోగులపై ఎస్మా ప్రయోగం చేస్తామనడం ప్రభుత్వ బెదిరింపులకు నిదర్శనమని, ఇది ప్రజాపాలన విధానమా అని ప్రశ్నించారు. ఆర్టిజన్ల డిమాండ్లపై వెంటనే చర్చలు జరిపి పరిష్కారం చూపాలని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు.డిమాండ్లు పరిష్కరించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, అవసరమైతే ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

# మసిగుండ్లపల్లిలో భారీగా రేషన్ బియ్యం స్వాధీనం

127 భస్తాలు పట్టివేత బోలెరో వాహనం సీజ్



మిడ్జిల్ ఏప్రిల్ 13(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలం మసిగుండ్లపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ స్థాయిలో రేషన్ బియ్యాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. సోమవారం తెల్లవారుజామున సుమారు ఉదయం 6 గంటల సమయంలో, పక్కా సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు గ్రామంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా సుల్తాన్ ఇంట్లో అనుమానాస్పదంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని పరిశీలించగా, అది ప్రభుత్వానికి చెందిన రేషన్ బియ్యం అని అధికారులు నిర్ధారించారు. వెంటనే సివిల్ సప్లయ్ శాఖ అధికారులకు మరియు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ డీటీ వెంకటేశ్వర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మొత్తం 127 భస్తాలు (52 క్వింటాళ్లు 17 కిలోలు) రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే అక్కడే నిలిపి ఉంచిన అసిఫ్ బోలెరో వాహనాన్ని సీజ్ చేసి మిడ్జిల్ పోలీసులకు అప్పగించారు.స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని ప్రైవేట్ వాహనాల ద్వారా జడ్చర్లలోని ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించినట్లు ఎన్ఫోర్స్మెంట్ డీటీ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచిన వ్యక్తిపై అవసరమైన కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలుప్రభుత్వం ప్రజలకు సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, రవాణా చేయడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ చర్యలు గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలకు సిద్ధం సిద్దిపేట ఏప్రిల్ 14న ఘనంగా నిర్వహణ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 13:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతోత్సవ వేడుకలను ఏప్రిల్ 14న సిద్దిపేటలో ఘనంగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమం ఉదయం 10:00 గంటలకు సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా (పాత బస్టాండ్) వద్ద జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుంది. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించనున్నారు.జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి (ఎఫ్ఏసీ) ఎండి హమీద్ కోరారు.

# "అరైవ్-అలైవ్" కార్యక్రమం ప్రారంభం రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరి కలెక్టర్ హైమావతి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 13:సోమవారం కొండపాక మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన "అరైవ్-అలైవ్" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలంటే రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. కార్యక్రమం ప్రారంభంలో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక థీమ్‌లతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, ఏప్రిల్ 13 నుండి 18 వరకు "రోడ్డు భద్రత వారంగా" ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇంటి నుండి బయలుదేరిన ప్రతి వ్యక్తి సురక్షితంగా తిరిగి చేరడమే ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు.గ్రామస్థాయిలో రహదారి భద్రతను బలోపేతం చేసేందుకు సర్పంచ్, ఏఎన్ఎం, సమాఖ్య సభ్యులు, వార్డు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీలు చెడు రహదారులను గుర్తించడం, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రోడ్డుపక్కన ఉన్న చెట్లు, పొదలను తొలగించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో త్వరిత స్పందన కోసం వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రెండు చక్రాల వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు.అధిక వేగం, ఓవర్‌లోడ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘన వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని తెలిపారు. వాహనాలు సక్రమంగా నిర్వహణలో ఉండాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని స్పష్టం చేశారు.రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘించిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రమాదాల సమయంలో టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా సహాయం పొందవచ్చని తెలిపారు. బాధితులను రక్షించిన వారికి ప్రభుత్వం ప్రోత్సాహక నగదు అందిస్తుందని పేర్కొన్నారు.అనంతరం "అరైవ్-అలైవ్" కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శంకర్ నారాయణ, గ్రామ సర్పంచ్ మంచాల నవీన, ఎంపీఓ, తహసీల్దార్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




మిడ్జిల్ ఏప్రిల్ 13(లోకల్ గైడ్ ):అంబేద్కర్ విజ్ఞాన సేవా సమితి మిడ్జిల్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14, 2026 మంగళవారం జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షులు బరిగెల దేవయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటలకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించబడతాయి. అనంతరం సభ నిర్వహించబడుతుంది. సాయంత్రం 4 గంటలకు ర్యాలీ ప్రారంభం కానుంది.ఈ వేడుకలకు మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ యువజన సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపార వర్గ ప్రతినిధులు, ఆర్య వైశ్య సంఘ సభ్యులు, అంబేద్కర్ సంఘ సీనియర్ నాయకులు మరియు సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.ఈ సందర్భంగా ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణిలో 235 అర్జీలు స్వీకరణ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు అబ్దుల్ హమీద్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 13: సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం ( సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలిపారు.భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్లు మరియు ఇతర సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మొత్తం 235 అర్జీలను స్వీకరించారు. బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అర్జిదారులు మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సకాలంలో సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో నాగరాజమ్మ, ఏఓ రాజ్‌కుమార్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మేడిపల్లి భూముల వివాదం: ఎమ్మార్వో, ఆర్ఐల సస్పెన్షన్ డిమాండ్ కలెక్టర్‌కు గ్రామస్తుల ఫిర్యాదు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 13:చిన్నకోడూరు మండలం మేడిపల్లి గ్రామంలో భూవివాదం తీవ్రతరమైంది. నిషేధిత జాబితాలో ఉన్న భూములను పట్టాలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తూ టిడిపిఎస్ ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.గ్రామస్తుల వివరాల ప్రకారం, సర్వే నెంబర్ 96కు చెందిన భూమి గత 50 సంవత్సరాలుగా నిషేధిత జాబితాలో ఉండగా, ప్రస్తుతం భూభారతి రికార్డుల్లో కూడా అదే విధంగా నమోదు అయి ఉందని తెలిపారు. అయినప్పటికీ తప్పుడు నివేదికలు సృష్టించి పట్టాగా మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.ఈ విషయంపై పలుమార్లు చిన్నకోడూరు ఎమ్మార్వో మరియు ఆర్ఐలకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లభించలేదని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న వారిపై వెంటనే సస్పెన్షన్ చర్యలు తీసుకుని పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములను పట్టాలుగా ఎలా మార్చుతారని ప్రశ్నించినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు సర్వే నెంబర్ 96ను నిషేధిత జాబితాలో కొనసాగించాలని ఆదేశించినట్లు సమాచారం.ఈ ఘటనపై సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## వడదెబ్బపై అప్రమత్తంగా ఉండండి: ఆరోగ్య శాఖ సూచనలు పాటించాలి కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 13:సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన అవగాహన గోడపత్రికను ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులు అధికంగా వీస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎండాకాలంలో వడదెబ్బ (హీట్ స్ట్రోక్) నుంచి రక్షణ పొందేందుకు వైద్య ఆరోగ్య శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.తీవ్రమైన తలనొప్పి, దాహం, శరీరంలో నీరు తగ్గిపోవడం, వాంతులు, విరోచనాలు, అపస్మారక స్థితి వంటి లక్షణాలు కనిపించిన వెంటనే బాధితుడిని నీడలోకి తీసుకెళ్లి చల్లటి నీటితో శరీరాన్ని తుడవాలని తెలిపారు. మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు ఇవ్వాలని, వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు.ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లోనే పనులు నిర్వహించుకోవాలని, ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో బయటకు వెళ్లడం నివారించాలని తెలిపారు. బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ, గొడుగు లేదా రుమాల్ ఉపయోగించాలని, అత్యవసర ప్రయాణాల్లో ఓఆర్ఎస్, మజ్జిగ, నిమ్మరసం వెంట తీసుకెళ్లాలని సూచించారు.పిల్లలు ఎండలో బయటకు వెళ్లకుండా చూడాలని, ఆరు నెలల లోపు శిశువులకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలిపారు. కాటన్ దుస్తులు ధరించడం, ఎక్కువగా నీరు మరియు ద్రవపదార్థాలు తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, వడదెబ్బ బాధితులకు తక్షణ ప్రథమ చికిత్స అందించాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. ధనరాజ్, డీఎఫ్ఓ పద్మజ రాణి, డీఆర్ఓ నాగరాజమ్మ, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పారిశ్రామికవేత్తల సాధికారతే లక్ష్యం .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఏప్రిల్ 14న 'వీ హబ్' నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభం



పెద్దపల్లి, ఏప్రిల్ - 13:(లోకల్ గైడ్)మహిళలు స్వయం శక్తితో ఎదిగి పారిశ్రామికవేత్తలుగా రాణించేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 14న ఉదయం గం.11-00లకు ఐటి, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు 'వీ హబ్ (ఔజు ఖఖదీ) మహిళా నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని' ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కేంద్రం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఆదాయ మార్గాలను మెరుగుపరుచుకొని స్వంత వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన శిక్షణ అందించబడుతుందని తెలిపారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్‌లో గుర్తింపు వచ్చేలా బ్రాండింగ్, ప్యాకేజింగ్, నాణ్యతా ప్రమాణాలపై నిపుణులచే అవగాహన కల్పించబడుతుందని పేర్కొన్నారు.అలాగే ఉత్పత్తులను సమర్థవంతంగా విక్రయించడానికి అవసరమైన మార్కెటింగ్ నైపుణ్యాలు, పోటీ పరిస్థితులను ఎదుర్కొనే విధానాలపై కూడా శిక్షణ అందించబడుతుందని తెలిపారు. గృహిణులతో పాటు డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థినులకు సాఫ్ట్ స్కిల్స్ మరియు ఉపాధి నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని వివరించారు.మహిళలు కేవలం ఉత్పత్తుల తయారీదారులుగానే కాకుండా, వాటిని మార్కెట్ చేసే స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, కళాశాలల విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...




లోకల్ గైడ్' ఖమ్మం రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత : పోలీస్ కమిషనర్ రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలను సమాయత్వం చేసేందుకు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ విభాగాలు చెందిన అధికారులు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఖమ్మం రూరల్ మండలం, వరంగల్ క్రాస్ రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. - ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. భారీ వాహనాలు, నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎడమ వైపున, మిగిలినవి కుడి వైపున నడపాలన్నారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదన్నారు. పార్కింగ్ లైట్లు లేకుండా పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాలపై రేడియస్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షితంగా ఉండటం చాల కీలకమని పేర్కొన్నారు. సురక్షితంగా రోడ్డు దాటడం కోసం పాఠశాలలు, పార్కుల దగ్గర రోడ్లపై "నెమ్మదిగా నడపండి" అనే సైన్ బోర్డులను గమనించాలని సూచించారు.కార్యక్రమంలో రూరల్ ఇన్స్పెక్టర్ రాజు, విద్యుత్ శాఖ (ఏఈ) కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూలే, అంబేద్కర్ జయంతులు ఘనంగా నిర్వహణ

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్పల్లి లో మహానుభావులైన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి మరియు భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. చందన గారు ముఖ్య అతిథిగా హాజరై కీలక ప్రసంగం చేశారు. ఆమె తన ప్రసంగంలో పూలే గారు మరియు అంబేద్కర్ గారి సామాజిక సేవలు, విద్యా ప్రాముఖ్యత, సమానత్వం కోసం చేసిన కృషిని విశదీకరించారు. సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధికి వారి ఆలోచనలు మార్గదర్శకమని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నాగుల వేణు గారు కూడా ప్రసంగిస్తూ, యువత సమాజ సేవలో చురుకుగా పాల్గొని పూలే మరియు అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు , వాలంటీర్ల సహకారంతో నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పూలే గారు మరియు అంబేద్కర్ గారి చిత్రాలకు పుష్పాంజలి ఘటించారు. విద్యార్థులు ప్రసంగాలు, నినాదాలు ద్వారా వారి సందేశాలను తెలియజేశారు. సామాజిక న్యాయం, విద్య, సమానత్వంపై చర్చలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా .లక్ష్మయ్య, అధ్యాపకులు డా..పద్మ ఏ.గోపాల్, ఎన్.జానారెడ్డి,ప్రవీణ్ కుమార్, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. చివరగా నిర్వాహకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం

ప్రజావాణి కార్యక్రమానికి 168 అర్జీలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై వినతులను అందించేందుకు వచ్చిన 168 అప్లికేషన్స్ ప్రజల నుండి హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 168 అర్జీలను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసిన దరఖాస్తులను సంబంధిత అధికారులను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్, ఆర్డీవోలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డివో మేన శ్రీను, జడ్పి సీఈవో శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# జనగణన 2027 కు సంబంధించి, ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

జనగణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోలికెరీ.




నిర్మల్ జిల్లా ప్రతినిధి యాపిల్ 13 (లోకల్ గైడ్): జనగణనలో-2027 భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోలికెరీ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ, జనగణన కార్యక్రమంలో భాగంగా, త్వరలో నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గృహ గణన ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ రాష్ట్రస్థాయి 4 వ ర్యాంకర్ గడల రాంచరణ్ కు ఘనసన్మానం



తొర్రూరు(లోకల్ గైడ్ )తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం బైపిసి చదువుతున్న తొర్రూర్ కు చెందిన గడల రామ్ చరణ్ 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు దక్కించుకొని తన ప్రతిభను చాటుకున్నాడు. ఈ సందర్భంగా సోమవారం హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాల క్యాంపస్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కే ఎల్ ఎన్ ఆచార్య, కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, శ్రవణ్ రావు ,తిరుపతి తదితరులు ఇంటర్ ఫలితాల్లో బైపీసీ విభాగంలో 993 మార్కులతో రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంకు సాధించిన గడల రామ్ చరణ్ శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కళాశాల డైరెక్టర్లు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ కళాశాల ప్రత్యేకతను మరోసారి విద్యా లోకానికి చాటిచెప్పిన గడల రామ్ చరణ్ ను ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో కూడా రామ్ చరణ్ ఇదేవిధంగా భవిష్యత్తులో రాణించి తను ఎంచుకున్న మార్గంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సన్మానం పొందిన గడల రామ్ చరణ్ మాట్లాడుతూ తమ కళాశాల అధ్యాపక బృందం కృషి అంకితభావంతో చేసిన విద్యాబోధన, కళాశాల యాజమాన్యం, తమ కుటుంబ సభ్యులు అందించిన ప్రోత్సాహం కారణంగానే ఇంటర్ ఫలితాలు రాణించి రాష్ట్రస్థాయిలో 4 ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నాడు. సందర్భంగా ప్రతిభ కళాశాల అధ్యాపకులకు యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రతిభ జూనియర్ కళాశాల డైరెక్టర్లు కే ఎల్ ఎన్ ఆచార్య , కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, శ్రావణ్ రావు, తిరుపతి, కళాశాల సిబ్బంది పలువురు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

## అవసరమైన చోట రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్ ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం

## హాజరైన ఎస్పీ, వివిధ శాఖల అధికారులు




రాజన్న సిరిసిల్ల జిల్లా,లోకల్ గైడ్ తెలంగాణ:రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పీఆర్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్, వైద్య, ఎక్సైజు, విద్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ కమిటీ ఛైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా గతనెలలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా చర్చించిన అంశాలపై సమీక్ష చేశారు. రవాణా, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పోలీస్ శాఖ సంయుక్తంగా చేసిన సర్వే వివరాలపై ఆరా తీశారు. రవాణా శాఖ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.జిల్లాలో ఇప్పటి దాకా జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ గుర్తించారు? ఎన్ని పూర్తి చేశారో ఆరా తీశారు. జిల్లాలో మొత్తం 21 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని, 13 పనులు పూర్తి అయ్యాయని, మిగతా పనులు చేసేందుకు పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆర్ అండ్ బీ అధికారులు తెలిపారు. వేములవాడ నుంచి కరీంనగర్ రోడ్డులో అవసరమైన సైన్ బోర్డ్ పెట్టాలని, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిద్దిపేట సిరిసిల్ల రోడ్డులో రోడ్డు పైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని, సిరిసిల్లలో వీధి దీపాలకు మరమ్మత్తు చేయించాలని ఆదేశించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో అరైవ్.. అలైవ్ లో భాగంగా ఈ నెల 15 వ స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని పాఠశాలల ముందు సైన్ బోర్డ్ పెట్టాలని, రోడ్ క్రాసింగ్, సైకిల్ సేఫ్టీ డ్రైవింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ఇతర అంశాలపై విద్యార్థులతో వారి తల్లితండ్రులకు లేఖ రాయించాలని తెలిపారు. ఈ నెల 16 వ తేదీన మండల సభ నిర్వహించాలని ఆదేశించారు ఈ నెల 17వ తేదీన ఆర్ టీ సీ డ్రైవర్లు, కండక్టర్లు, ప్రైవేట్ స్కూల్ బస్, ఆటో, మున్సిపల్ శానిటేషన్ వాహనాల డ్రైవర్లకు గోల్డెన్ హవర్, సీపీఆర్ పై ట్రైనింగ్ ఇవ్వాలని, అందరికీ కంటి పరీక్షలు చేయాలని సూచించారు. అలాగే వాహనాల తనిఖీ చేయాలని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర వైద్య సదుపాయం, క్షతగాత్రులను హాస్పిటల్ కు తరలించి ప్రాణాలు కాపాడే వారికి రహవీర్ అర్థిక సహాయం, క్యాష్ లెస్ వైద్యంపై సమీక్ష చేశారు.

### అరైవ్.. అలైవ్ అమలు

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్.. అలైవ్ కింద జిల్లాలో వివిధ కార్యక్రమాలు అమలు చేస్తామని ఎస్పీ మహేష్ బీ గీతే తెలిపారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత నియమాలు పై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.సమావేశంలో నేషనల్ హైవే ఈఈ సురేష్, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీటీఓ లక్ష్మణ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్నుద్దిన్, జీజీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, వేములవాడ ఆర్టీసీ డీఎం శ్రీనివాస్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధాన నిర్ణయాల్లో యువత పదం రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా




రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): యువత భవిష్యత్తు మాత్రమే కాకుండా వర్తమానంలో మార్పును తీసుకువచ్చే శక్తి అని, బలమైన సమగ్ర భారతదేశ నిర్మాణం వారి ఆలోచనలు, భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా "మై భారత్" బడ్జెట్ క్వెస్ట్2026 నేషనల్ యూత్ డైలాగ్ (తెలంగాణ, తమిళనాడు)" రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఆల్గొనడం ఆనందదాయకమని గవర్నర్ పేర్కొన్నారు. యిర్ణయ ప్రక్రియతో



అనుసంధానించే వేదికగా భారత్ బడ్జెట్ క్వెస్ట్2026 కార్యక్రమం నిలిచిపోయింది.ఇలాంటి కార్యక్రమాలు భాగస్వామ్య పరిపాలనను బలోపేతం చేసి ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిభింబిస్థాయని తెలిపారు. ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేసిన అనుభవాన్ని గుర్తుపెట్టు, బడ్జెట్ మరియు అభివృద్ధి ప్రాధాన్యాల్లో యువత అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని అన్నారు.చర్చల్లో విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వంటి యువత సూచనలు ఇచ్చిన దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తారు. 2047 శక్తి, సృజనాత్మకత, నిబద్ధత కీలకమని గవర్నర్ స్పష్టం చేశారు."నారీ శక్తి: వికసిత భారత్ వాయిస్" మహిళల భాగస్వామ్యం, నాయకత్వం సమగ్రాభివృద్ధికి పునాది అని తెలుస్తుంది. యువ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు యువ మహిళలకు తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి, నాయకత్వ నైపుణ్యాలను తెలియజేస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో పార్లమెంటరీ అనుకరించి నిర్వహించిన చర్చల్లో పాల్గొన్న వారిలో ఆత్మవిశ్వాసం, సంభాషణ సామర్థ్యం, ప్రజా సమస్యలపై అవగాహన కల్పించారు.పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలను చేర్చడం అభినందనీయమన్ గురించి. "బాధ్యత అని, యువత దల

# ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్13(లోకల్ గైడ్ న్యూస్):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలనప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల పరిధిలో నిర్వహించబడుతున్నాయి.ఈ నేపథ్యంలో సోమవారం హనుమకొండలోని కాలోజి కళాక్షేత్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై ప్రసంగిస్తూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.పోలీసుల కళాజాతా, తెలంగాణ సాంస్కృతిక సారథి, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు రోడ్డు భద్రతపై నిర్వహించిన సామూహిక కార్యక్రమాలు ఆకట్టుకోగా,ప్రజల్లో అవగాహన పెంచి కనువిప్పు కలిగించాయి.అంతకుముందు పోలీసు, రవాణా శాఖల ఆధ్వర్యంలో కాలోజి కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లలో రోడ్డు భద్రతపై ప్రదర్శించిన ఎగ్జిబిట్లను ఎమ్మెల్సీ, పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్లు సందర్శించి తిలకించారుఈ కార్యక్రమంలో డిసిపి లు ధార కవిత, అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, రవి, అదనపు డిసిపి ప్రభాకరరావు, పోలీస్, రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కళాశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

# పోషణ్ పక్వాడ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో పోషణ్ పక్వాడ కార్యక్రమంపై సమన్వయ సమావేశం.హనుమకొండ: పోషణ్ పక్వాడ వారోత్సవాలలో భాగంగా షెడ్యూల్ ప్రకారం విభిన్న కార్యక్రమాలను మండలాల వారీగా విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో ఈ నెల 9 నుండి 23వరకు నిర్వహించే పోషణ్ పక్వాడ కార్యక్రమంపై సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో పోషణ్ పక్వాడ కార్యక్రమంపై వివిధ అంశాలను జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ తెలియజేయగా సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా తల్లీబిడ్డల ఆరోగ్యం పట్ల కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలతో పాటు పాఠశాలల్లో కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులలో సృజనాత్మకను పెంపొందించేవిధంగా విభిన్న కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులతో యోగా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఇందుకు అంగన్వాడీ టీచర్లకు యోగా సంబంధిత అంశాలపై శిక్షణ ఇవ్వాలన్నారు. చిన్నారులు ఆటలు ఆదుకునేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో ఆటవస్తువులను అందుబాటులో ఉంచాలన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు ఉపయోగపడేవిధంగా డొనేట్ టాయ్స్ కార్యక్రమం చేపట్టి వివిధ ఆటవస్తువులు సేకరించేవిధంగా కార్యక్రమం చేపట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల వారీగా కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, అడిషనల్ డీఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఎల్పీవో గంగా భవాని, మెప్మా కోఆర్డీనేటర్ రజిత రాణి, జీసీడీవో సునీత, పోషణ్ పక్వాడ జిల్లా కో ఆర్డీనేటర్ సుమలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజేంద్ర నగర్ చౌరస్తా లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని విజయవంతం చేయండి- జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ దాసరి రమేష్.



రాజేంద్రనగర్ (లోకల్ గైడ్ ): భారతదేశ రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘసంస్కర్త, ప్రపంచ మేధావి, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్135 వ జయంతి పురస్కరించుకొని మంగళవారం రాజేంద్రనగర్ చౌరస్తాలో ఉదయం 9 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, యువజన ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని రాజేంద్రనగర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ దాసరి రమేష్ కోరారు. ఈ మహనీయుని జయంతి సందర్భంగా కళాకారులచే ఆటపాటలు, ప్రముఖ వక్తల ఉపన్యాసాలు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## కాంగ్రెస్ తోనే పేదోళ్ళ సొంత ఇల్లు కల నెరవేరుతుంది...

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని,పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేర్కొన్నారు.సోమవారం నెన్నెల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీకి చెందిన మిట్ట రామక్క బుచ్చయ్య దంపతులకు ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ప్రభుత్వం నుంచి మంజూరైన 5లక్షలతో తమ స్వంత ఇల్లు నిర్మాణాన్ని పూర్తి చేసుకుని నిర్వహించిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గృహప్రవేశం నిర్వహించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తు పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని,ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం కోసం ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నాం అని అన్నారు.అనంతరం నెన్నెల మండల కేంద్రంలోని 6వ వార్డులో నూతన బోర్వెల్ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 59మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన 59లక్షల 6వేల844 విలువైన చెక్కులను 59మందికి ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయి. అమ్మాయిల వివాహాల సమయంలో ఆర్థిక భారం తగ్గించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశ్యం అని,అర్హులైన ప్రతి ఒక్కరు ఈ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని,పేదల అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుంది అని అన్నారు.గ్రామపంచాయతీలో మాజీ సర్పంచ్ తోట సుజాత,శ్రీనివాస్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామపంచాయతీ సర్పంచులు,ఉప సర్పంచులు,పలువురు మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలోని స్ ఫంక్షన్ హాల్ లో అంగన్ వాడి టీచర్లకి స్మార్ట్ ఫోన్లు పంపిణ కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల ప్రారంభించారు.



లోకల్ గైడ్' ఖమ్మం,తుమ్మల కామెంట్స్....రాజకీయప్రయోజనాలకి అతీతంగా పనిచేయాలి.యూనియన్ల పేరుమీద పోరాటాలు, ఉద్యమాలు చేస్తే ఏమి కావు... మీరు శక్తివంచన లేకుండా పనిచేస్తే చాలు మీకు కావాల్సినవి, రావాల్సినవి మీకు వస్తాయి.మీకు ఇచ్చే ఫోన్ సక్రమంగా వాడాలి.అంగన్



వాడిలో మీరు రోజు వారు చేసే పనులు మొత్తం ఇందులో పెట్టాల్సి వస్తుంది.చాలా మంది దీన్ని సైతం రాజకీయం చేయాలని చూస్తారు.ఎవరి మాటలు వినొద్దు.మీ ఫోన్ లో ప్రతీది మీ పైన ఆఫీసర్లు పరిశీలుస్తూనే వుంటారు.

## ప్రతి పేదింటికి వరాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు...

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రతి పేదింటి వరాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోదం అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నెపల్లి మండలం జజ్జరెల్లి గ్రామపంచాయతీలో 36మంది లబ్ధిదారులకు 3లక్షల 4వేల176 రూపాయల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఆడపిల్లల వివాహాల సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ



లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం లబ్ధి అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో తోడ్పడుతుందని,సమాజంలో ఆడపిల్లల పట్ల గౌరవం పెరగడంలో ఈ పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతను పాటిస్తు నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం జజ్జరెల్లి గ్రామపంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్‌తో పాటు 6గురు వార్డు సభ్యులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని,పార్టీపై నమ్మకంతో చేరిన వారికి తగిన గౌరవం,అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.మరింత మంది ప్రజలు అభివృద్ధి పథంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సృజన నర్సింగరావు,పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుగూడ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఆసిఫాబాద్ మండలం బూరుగుడ గ్రామంలో సోమవారం నాలుగో విడత అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నితికా పంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై ఆమె ప్రజలకు అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,వేగ పరిమితిని పాటించాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు.ప్రతి ఒక్కరు బాధ్యతగా వాహనాలు నడపాలని,అదేవిధంగా కుటుంబాల భద్రత కోసం జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.రోడ్డు భద్రత పాటిస్తామని ప్రజలు,పోలీస్ అధికారులు ప్రతిజ్ఞ చేశారు.పోలీసులు రోడ్డు భద్రతపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సిఐ బాలాజీ వరప్రసాద్,గ్రామ ప్రజలు,గ్రామ పాలక అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగిపోయిన రోడ్ల పనులు వెంటనే పూర్తి చేయాలి ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 13: సిద్దిపేట నియోజకవర్గంలో నిలిచిపోయిన రోడ్ల పనులపై వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ం. ఝతీఅంష్ట్ర ఝశీ ఆర్ & బి అధికారులను ఆదేశించారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఎస్ఈ, ఈఈ, ఏఈలతో సమావేశమై పెండింగ్ రోడ్ల పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన అనేక రోడ్ల పనులు ప్రస్తుతం అర్థాంతరంగా నిలిచిపోయాయని అన్నారు. సిద్దిపేట రింగ్ రోడ్ పనులు 80 శాతం పూర్తయ్యాయని, మిగిలిన 20 శాతం పనులు నిలిచిపోవడంతో గుంతలు ఏర్పడి రాత్రిపూట ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పాలమాకుల, విఠల్‌పూర్ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.సిద్దిపేటచిన్నకోడూరుఇల్లంతకుంట ఫోర్‌లైన్ రోడ్డు పనులు 70 శాతం పూర్తయ్యాక నిలిచిపోయాయని, రెండేళ్లుగా ఎలాంటి పురోగతి లేదని విమర్శించారు. ఎల్లమ్మ గుడి, లింగారెడ్డిపల్లి, చిన్నకోడూరు చౌడారం జంక్షన్ వద్ద రోడ్డు దుస్థితి మరింత ప్రమాదకరంగా మారిందన్నారు. ప్రజలు దుమ్ము, ధూళి, గుంతలతో ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా రామంచసిరిసిల్ల రోడ్డు, బుస్సాపూర్ఇర్కోడ్రాంపూర్ రోడ్ల పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. నంగునూర్ మండలంలో జ=ఖీ నిధులతో మంజూరైన ముంద్రాయిఅంక్షాపూర్‌నాగరాజుపల్లి రోడ్డు 70 శాతం పూర్తయ్యాక బిటి ఫైనల్ లేయర్ పనులు ఆగిపోయాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే దర్గపల్లి బ్రిడ్జ్ పనులు కూడా వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రజల భద్రత దృష్ట్యా రోడ్ల పనుల్లో నిర్లక్ష్యం వీడి తక్షణమే చొరవ చూపాలని ఆయన స్పష్టం చేశారు.

## రోడ్డుపై నడిపే వాహనదారులు పూర్తి జాగ్రత్తలు పాటించాలి....

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక 99రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని రాపల్లి గ్రామంలో రహదారి భద్రత కమిటీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,డిసిసి ఎ భాస్కర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.రోడ్డుపైన వాహనాలతో వెళ్లేటప్పుడు పూర్తి జాగ్రత్తలు పాటించాలని కోరారు.మనం రోడ్డుపై ప్రయాణించేటప్పుడు మనకు కుటుంబం ఉందని ఆలోచించి జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు.అనంతరం ఆర్ అండ్ బి,పోలీసు అధికారులకు పలు సూచనలు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎసిపి ప్రకాష్,వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని బట్వాన్ పల్లి గ్రామపంచాయతీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని టి జి ఎన్ పి డి సి ఎల్ బెల్లంపల్లి రూరల్ ఎఈ ఆ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బిఆర్ఎస్ నాయకులు కోరారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ 7వ వార్డు సభ్యులు రత్నం సోమయ్య,బిఆర్ఎస్ నాయకులు గోమాస వినోద్ లు మాట్లాడుతూ సమస్యల తరబడి గ్రామంలో అనేక విద్యుత్ సమస్యలు నెలకొన్నయని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అకస్మాత్తుగా అంతరాయం కలుగుతుందని, అదేవిధంగా ఓల్టేజ్ డ్రాప్ కలుగుతుందని తెలిపారు.నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి నిరంతరం విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని ఏఈని కోరారు.సానుకూలంగా స్పందించిన ఏఈ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత... 15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత...



బెల్లంపల్లి(లోకల్ గైడ్) శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాల మేరకు15వవార్డు కౌన్సిలర్ నేతృత్వంలో బెల్లంపల్లి వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ కె జ్యోతి సమక్షంలో స్థానిక వార్డు ప్రజలకు సోమవారం రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు.రోడ్డు భద్రత పట్ల వ్యవరించాల్సిన నియమాలపై కౌన్సిలర్,వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ కె జ్యోతిలు వార్డు ప్రజల చేత ప్రమాణం చేయించారు.భారతదేశ పౌరులుగా,మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తామని,అదేవిధంగా ఇతరులకు తెలియజేస్తానని,తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని,రోడ్డు ప్రమాదలు జరుగకుండా తమ కర్తవ్యాలను శ్రద్ధతో అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తామని,రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన,ప్రేరేపించడం లేకుండా ప్రజలందరు రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తామని స్థానిక ప్రజలతో ప్రమాణం చేయించారు.తెరిచి ఉన్న బావులను పూడ్చడం,మూసివేయడం,రోడ్లపై పొదలను తొలగించడం,రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఎదుటి వారికి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్త డ్రైవింగ్ చేస్తు తమ విలువైన ప్రాణాలను కాపాడుకోని,కుటుంబానికి భరోసాగా బాధ్యతగా ఉన్నామని గుర్తు చేసుకోవాలని కౌన్సిలర్,హెడ్ కానిస్టేబుల్ తెలియజేశారు.ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రత నియమ,నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోమంచిర్యాల జిల్లా కన్వీనర్ టిపిసిసి మీడియా,కమ్యూనికేషన్స్ ఇంచార్జి దేవసాని ఆనంద్,నాయకులు కాశీపాక రాజరత్నం,ఎస్కె గౌస్,బొల్లి వంశీ,సాదిక్,అంగన్వాడీ టీచర్ పద్మ,ఆశావర్కర్ సుజాత, ఆయమ్మ కమలమ్మ స్థానిక బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి.

### జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళీకేరి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళీకేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా



ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లుసూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన: 'ఆరా ఇగ్నైట్స్ చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

ఏప్రిల్ 13:వేసవి సెలవుల్లో విద్యార్థులు ఈతకు వెళ్లే సమయంలో ప్రమాదాల బారిన పడకుండా ఉండాలనే ఉద్దేశంతో 'ఆరా ఇగ్నైట్స్ చారిటబుల్ ట్రస్ట్'వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సోమవారం ఒకే రోజు మూడు వేర్వేరు ప్రాంతాల్లో నీటి ప్రమాదాల నివారణ మరియు రక్షణ జాగ్రత్తలతో కూడిన పోస్టర్లను ఆవిష్కరించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు.ముఖ్య అతిథుల చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణకళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ కార్యాలయం (ఆర్డిఓ ఆఫీస్) లో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో వసంతబాబు మరియు మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:వేసవిలో పిల్లలు చెరువులు, బావుల వద్దకు వెళ్లేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలి.నీటి లోతు తెలియకుండా దిగడం ప్రాణాపాయానికి దారితీస్తుంది.ప్రమాదవశాత్తు ఎవరైనా నీటిలో మునిగినప్పుడు ప్రాణాలను కాపాడే సి.పి.ఆర్ (సి.పి.ఆర్)ప్రాథమిక చికిత్సపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలి.పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు 1.కె.సి.జి.హెచ్.ఎస్ పాఠశాల (కళ్యాణదుర్గం) ఉపాధ్యాయులు త్రివిక్రమారావు మరియు చిత్తయ్య గార్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు పాటించాల్సిన నియమాలను వివరించారు.2. జడ్పీహెచ్ఎస్ ములకలేడు3. (కంబదూరు మండలం):ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరప్ప మరియు జనవిజ్ఞాన వేదిక బాధ్యులు చిత్తప్ప గార్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ట్రస్ట్ సూచించిన ముఖ్యమైన జాగ్రత్తలు :తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండా పిల్లలను నీటి వనరుల వద్దకు పంపరాదు.చెరువులు, బావుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను గమనించాలి.ఈత రాని వారు, లోతు తెలియని చోట నీటిలోకి దిగకూడదు.అత్యవసర సమయంలో జ్రూ= నిర్వహించే విధానంపై కనీస అవగాహన పెంచుకోవాలి.ఈ కార్యక్రమంలో ఆరా ఇగ్నైట్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శ్రీ లోకేష్ , డాక్టర్ రాజేష్ , డాక్టర్ శరణ్ ,రమేష్ ,హర్ష ,ఉమా రెడ్డి , పాఠశాల సిబ్బంది మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.సమాజ హితం కోసం ఈ కార్యక్రమాన్ని రూపొందించిన ట్రస్ట్ అధ్యక్షులు గంగిరెడ్డి ని, చైర్మన్ లోకేష్ ని, వైస్ చైర్మన్ డాక్టర్ రాజేష్ ని, జనరల్ సెక్రటరీ శరణ్ ని మరియు ఆరా ఇగ్నైట్లు టీమ్ ను పలువురు వక్తలు అభినందించారు.

## ఇంటింటికీ ఏపీ ఎయిమ్స్ యాప్ ప్రచారం రైతులకు కీలక సూచనలు.

మండల వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్..

మండలంలోని రాతన, జొన్నగిరి, బొందిమడుగుల పలుగ్రామాల్లో సోమవారం ఏపీ ఎయిమ్స్ యాప్‌పై విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్,అధికారులు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి యాప్ ఉపయోగాలు, పనితీరు గురించి ప్రజలకు వివరించి, అక్కడికక్కడే యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్, మాట్లాడుతూ, ప్రస్తుత సంవత్సరం ఎల్నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల రైతులు ఉల్లిగడ్డ సాగును సాధ్యమైనంత వరకు తగ్గించి, ఆముదం, కుర్రా, సజ్జ వంటి పొడి భూములకు అనుకూలమైన పంటలను సాగు చేయాలని సూచించారు.రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టి నష్టాలను తగ్గించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు మృతి...

నివాళులర్పించిన ఉమామహేశ్వర నాయుడు...

:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం రూరల్ మండలం కాపర్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రంగారెడ్డి కుమారుడు కిరణ్ రెడ్డి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు,మరియు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్తి, గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ చంద్రనాయక్, భాస్కర్ రెడ్డి,దురదకుంట బ్రహ్మయ్య, నరేంద్ర రెడ్డి, రవి,తదితరులు నివాళులు అర్పించారు.

## చిరు వ్యాపారస్తులకు గొడుగులు పంపిణీ

చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు మంజునాథ్ ఆధ్వర్యంలో కుప్పం పట్టణంలో వ్యాపారం నిర్వహిస్తున్న వారికి ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గొడుగులు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పి.ఎస్. మునిరత్నం, పి కె యం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ , జనసేన ఇంచార్జి నరేష్, రాజు కుమార్ , భారతి త్రిలోక్, గోపినాథ్, రవి , సోము, దాము, అప్పు ముకేశ్, మునెప్ప, వేణు, వేలు, చిరు వ్యాపారస్తులు

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

మంగళవారం - 14 - ఏప్రిల్ - 2026

# ప్రసిద్ధ్ పరాక్రమం

### 4 వికెట్లతో మెరిసిన గుజరాత్ టైటాన్స్ పేసర్

### లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై గిల్ బృందం ఘనవిజయం




లక్నో: ఐపీఎల్ 19వ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ వరుసగా రెండో విజయం ఖాతాలో వేసుకుంది. ఆదివారం 'డబుల్ హెడర్'లో భాగంగా జరిగిన తొలి పోరులో మాజీ విజేత గుజరాత్ 7 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌పై గెలిచింది. గత మ్యాచ్‌లో ముకుల్ చౌదరీ మెరుపులతో విజయం సాధించిన లక్నో... ఈ పోరులో అటు బ్యాటింగ్ లో, ఇటు బౌలింగ్‌లో కనీస ప్రతిఘటన కనబర్చలేకపోయింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన లక్నో నిర్ణిత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. ఓపెనర్ మార్క్రమ్ (21 బంతుల్లో 30; 5 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ కాగా... మిగిలిన బ్యాటర్లలో ఒక్కరు కూడా ఇరవై పరుగులు చేయలేకపోయారు. కెప్టెన్ రిషభ్ పంత్ (18), మార్ష్ (11), ఆయుశ్ బదోనీ (9), పూరన్ (19), అబ్దుల్ సమద్ (18), ముకుల్ చౌదరీ (18), జార్జ్ లిండే (16), షమీ (12 నాటౌట్) తలా కొన్ని పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ప్రసిధ్ కృష్ణ 28 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనలో గుజరాత్ టైటాన్స్ 18.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 165 పరుగులు చేసింది. జోస్ బట్లర్ (37 బంతుల్లో 60; 11 ఫోర్లు), కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (40 బంతుల్లో 56; 6 ఫోర్లు, 1 సిక్స్) అర్ధశతకాలతో ఆకట్టుకున్నారు. లక్ష్యం పెద్దది కాకపోవడంతో టైటాన్స్ ఆడుతూ పాడుతూ ముందుకు సాగింది.




#### స్కోరు వివరాలు

లక్నో సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్: మార్క్రమ్ (సి) సుందర్ (బి) ప్రసిధ్ 30; మార్ష్ (సి) గిల్ (బి) రబాడ 11; పంత్ (సి) తెవాటియా (బి) సిరాజ్ 18; బదోని (సి) ఫిలిప్స్ (బి) ప్రసిధ్ 9; పూరన్ (సి) గిల్ (బి) ప్రసిధ్ 19; అబ్దుల్ సమద్ (సి) ఫిలిప్స్ (బి) అశోక్ 18; ముకుల్ (సి) బట్లర్ (బి) ప్రసిధ్ 18; లిండే (సి) (సబ్) షారుక్ (బి) అశోక్ 16; షమీ (నాటౌట్) 12; అవేశ్ (నాటౌట్) 4; ఎక్స్‌ట్రాలు 9; మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 164.

వికెట్ల పతనం:1-14, 2-45, 3-69, 4-74, 5-109, 6-118, 7-131, 8-157.

బౌలింగ్: సిరాజ్ 4-0-19-1; రబాడ 4-0-54-1; అశోక్ 4-0-32--2; ప్రసిధ్ 4-0-28-4; రషీద్ 4-0-25-0.

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: సాయి సుదర్శన్ (సి) అవేశ్ (బి) రాఠీ 15; గిల్ (సి) పంత్ (బి) ప్రిన్స్ 56; బట్లర్ (సి) మార్క్రమ్ (బి) షమీ 60; సుందర్ (నాటౌట్) 21; తెవాటియా (నాటౌట్) 10; ఎక్స్‌ట్రాలు 3; మొత్తం (18.4 ఓవర్లలో 3 వికెట్లకు) 165.

వికెట్ల పతనం: 1-45, 2-129, 3-135.

బౌలింగ్: షమీ 4-0-36-1; ప్రిన్స్ 4-0-31-1; దిగ్వేశ్ రాఠీ 4-0-31-1; లిండే 3-0-28-0; అవేశ్ 2-0-24-0; మార్క్రమ్ 1.4-0-15-0.

# భళా బెంగళూరు

### ముంబై ఇండియన్స్‌పై జయభేరి

### రాణించిన సాల్ట్, కోహ్లి, పాటీదార్

### రూథర్‌ఫోర్డ్ మెరుపులు వృథా







ముంబై: టాప్--3 బ్యాటర్ల దూకుడుకు బౌలర్ల సహకారం తోడవడంతో... రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఐపీఎల్‌లో మూడో విజయం నమోదు చేసుకుంది. గత మ్యాచ్‌లో రాజస్తాన్ దూకుడు ముందు నిలువలేకపోయిన బెంగళూరు... ముంబైపై సమష్టిగా సత్తా చాటింది. ఆదివారం వాంఖడే వేదికగా జరిగిన పోరులో డిఫెండింగ్ చాంపియన్ బెంగళూరు 18 పరుగుల తేడాతో ఐదుసార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్‌పై గెలుపొందింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు నిర్ణిత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 240 పరుగులు చేసింది. ఫిల్ సాల్ట్ (36 బంతుల్లో 78; 6 ఫోర్లు, 6 సిక్స్‌లు), విరాట్ కోహ్లి (38 బంతుల్లో 50; 5 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ రజత్ పాటీదార్ (20 బంతుల్లో 53; 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. ఆఖర్లో టిమ్ డేవిడ్ (16 బంతుల్లో 34 నాటౌట్; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధాటిగా ఆడాడు. అనంతరం లక్ష్యఛేదనలో ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 222 పరుగులు చేసి ఓడిపోయింది. కెప్టెన్ హార్దిక్ పాండ్యా (22 బంతుల్లో 40; 6 ఫోర్లు, 1 సిక్స్), రికెల్టన్ (22 బంతుల్లో 37; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), సూర్యకుమార్ యాదవ్ (22 బంతుల్లో 33; 5 ఫోర్లు) పోరాడినా ఫలితం లేకపోయింది. భారీ ఛేదనలో ముంబై వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి లయ దొరకబుచ్చు కోలేకపోయింది. ఆఖర్లో రూథర్‌ఫోర్డ్ (31 బంతుల్లో 71 నాటౌట్; 1 ఫోర్, 9 సిక్స్‌లు) ధనాధన్ షాట్‌ల విరుచుకుపడినా అది ఓటమి అంతరాన్ని తగ్గించేందుకే పరిమితమైంది. 19 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద 'హిట్‌మ్యాన్' రోహిత్ శర్మ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగడం కూడా ఫలితంపై ప్రభావం చూపింది. బెంగళూరు బౌలర్లలో సుయాశ్ శర్మ 2 వికెట్లు పడగొట్టాడు. ముంబై స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకొని బెంగళూరు భారీ షాట్‌లతో విరుచుకుపడగా... బెంగళూరు స్పిన్నర్లు పరుగులు కట్టడి చేయడంతో పాటు వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

#### స్కోరు వివరాలు

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: సాల్ట్ (సి) హార్దిక్ (బి) శార్దుల్ 78; కోహ్లి (సి) సూర్యకుమార్ (బి) హార్దిక్ 50; రజత్ (సి) తిలక్ (బి) సాంట్నర్ 53; టిమ్ డేవిడ్ (నాటౌట్) 35; జితేశ్ (ఎల్బీ) (బి) బౌల్ట్ 10; షెఫర్డ్ (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు 13; మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 240.

వికెట్ల పతనం: 1-120, 2-185, 3-194, 4-231.

బౌలింగ్: బౌల్ట్ 4-0-50-1; హార్దిక్ 4-0-39-1; బుమ్రా 4-0--35-0; సాంట్నర్ 4-0--43-1; మార్కండే 2-0-40-0; శార్దుల్ 2-0-32-1.

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: రికెల్టన్ (సి) భువనేశ్వర్ (బి) సుయాశ్ 37; రోహిత్ (రిటైర్డ్ హర్ట్) 19; సూర్యకుమార్ (సి) రసిక్ (బి) కృనాల్ 33; తిలక్ వర్మ (సి) డఫీ (బి) సుయాశ్ 1; హార్దిక్ (సి) షెఫర్డ్ (బి) డఫీ 40; రూథర్‌ఫోర్డ్ (నాటౌట్) 71; నమన్ ధీర్ (సి) రజత్ (బి) రసిక్ 1; సాంట్నర్ (నాటౌట్) 8; ఎక్స్‌ట్రాలు 12; మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 222.

వికెట్ల పతనం: 1-72, 2-74, 3-121, 4-145, 5-154.

బౌలింగ్: డఫీ 4-0-58-1; భువనేశ్వర్ 4-0-38-0; రసిక్ సలామ్ 2.5-0-23-1; కృనాల్ 4-0-26-1; సుయాశ్ 4-0-47-2; షెఫర్డ్ 1.1-0-28-0.

# రోజూ వ్యాయామం చేస్తే.. మెదడుకు ఎంతో మేలు.. అధ్యయనంలో వెల్లడి..

నిత్యం వ్యాయామం చేస్తే శరీరం ఫిట్‌గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. బరువును నియంత్రించడంలో, శారీరక దృఢత్వాన్ని పెంచడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా మానసిక ఆరోగ్యం మెరుగుపడటంలో, మూడ్‌ను సరిచేయడంలో కూడా వ్యాయామం సహాయపడుతుందని ఇప్పటికే అనేక అధ్యయనాలు వెల్లడించాయి. ఇప్పుడు తాజా పరిశోధన ప్రకారం వ్యాయామం జ్ఞాపకశక్తి, మెదడు పనితీరును కూడా గణనీయంగా మెరుగుపరుస్తుందని వెల్లడైంది. బ్రెయిన్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, కేవలం 20 నిమిషాల వ్యాయామం చేసినా మెదడు సమాచారాన్ని ప్రాసెస్ చేయడం, నిల్వ చేయడం మరింత సమర్థవంతంగా జరుగుతుందని తేలింది. వ్యాయామం మెదడుపై ఎలా ప్రభావం చూపుతుందో మనుషులలో నేరుగా నిరూపించిన మొదటి పరిశోధనల్లో ఇదొకటి. ముఖ్యంగా మెమరీకి సంబంధించిన ఎలక్ట్రికల్ సిగ్నల్స్‌పై వ్యాయామం ప్రభావం ఎలా ఉంటుందో ఈ అధ్యయనం స్పష్టతనిచ్చింది.



### వ్యాయామం చేస్తే మరింత సమాచార మార్పిడి..

ఈ పరిశోధనలో 17 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ఎపిలెప్సీ రోగులను పరిశీలించారు. వీరి మెదడులో ఇప్పటికే చికిత్స భాగంగా ఎలక్ట్రోడ్లు అమర్చబడి ఉండటం వల్ల, హిప్పోక్యాంపస్, కార్టెక్స్ ప్రాంతాల నుండి నేరుగా ఎలక్ట్రికల్ సిగ్నల్స్‌ను నమోదు చేసే అవకాశం లభించింది. వారు వ్యాయామానికి ముందు విశ్రాంతి తీసుకోవడం, 20 నిమిషాలు స్టేషనరీ సైకిల్‌పై వ్యాయామం చేయడం, తరువాత మళ్లీ విశ్రాంతి తీసుకోవడం వంటి దశల్లో ఈ పరిశీలనలు జరిపారు. ఈ అధ్యయనం కొన్ని కీలక విషయాలను బయటపెట్టింది. వ్యాయామం చేసిన తరువాత హిప్పోక్యాంపస్‌లో రిపుల్స్ అనే ఎలక్ట్రికల్ సిగ్నల్స్ సంఖ్య పెరిగింది. అంటే మెదడు మరింత ఎక్కువ సమాచారాన్ని పంపించడం ప్రారంభించింది. అలాగే హిప్పోక్యాంపస్, కార్టెక్స్ మధ్య కమ్యూనికేషన్ బలపడింది. ఈ రెండు ప్రాంతాలు ఒకే తరంగదైర్ఘ్యంలో పని చేయడం వల్ల సమాచార మార్పిడి మరింత సమర్థవంతంగా మారింది.

### జ్ఞాపకశక్తి పెరుగుదల..

ముఖ్యంగా ఈ మెరుగుదల మెమొరీకి సంబంధించిన నెట్‌వర్క్‌లలోనే కనిపించింది. అంటే వ్యాయామం మెమొరీ నిర్మాణానికి అవసరమైన మెదడు ప్రక్రియలను ప్రత్యేకంగా ఉత్తేజపరుస్తుందన్నమాట. రిపుల్స్ అనేవి మెదడులో ఏర్పడే చిన్న ఎలక్ట్రికల్ తరంగాలు. ఇవి మెమొరీని నిర్మించడంలో, గుర్తు చేసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సాధారణంగా ఇవి నిద్రలో లేదా విశ్రాంతి సమయంలో కనిపిస్తాయి. వ్యాయామం వీటి కార్యకలాపాలను పెంచుతుందని పరిశోధకులు గుర్తించారు. ఇంకా ఆసక్తికరమైన విషయం ఏమిటంటే వ్యాయామం తీవ్రత కూడా ఇందులో ప్రభావం చూపుతుంది. హృదయ స్పందన రేటు ఎక్కువగా ఉన్నప్పుడు ఈ రిపుల్ కార్యకలాపం మరింత బలంగా కనిపించింది. అంటే కొంచెం కష్టమైన వ్యాయామం మెదడుకు ఇంకా ఎక్కువ ప్రయోజనం చేకూరుస్తుందన్నమాట. ఈ అధ్యయనం ఒక ముఖ్యమైన విషయాన్ని స్పష్టం చేసింది. వ్యాయామం కేవలం శరీరానికి మాత్రమే కాదు, మెదడు పనితీరుకు కూడా ఎంతో అవసరం. మెమొరీ మెరుగుపడటానికి, ఆలోచన స్పష్టత పెరగటానికి వ్యాయామం సహాయపడుతుంది. అందుకే ప్రతిరోజూ కొంత సమయం శారీరక కార్యకలాపాలకు కేటాయించడం ఆరోగ్యకరమైన జీవనశైలికి కీలకమని నిపుణులు సూచిస్తున్నారు.

# వేసవిలో చెరకు రసం, పుచ్చకాయ రసం.. రెండింటిలో దేన్ని తీసుకోవాలి..?

దేశంలోని చాలా ప్రాంతాల్లో ఇప్పటికే వేసవి తీవ్ర రూపం దాల్చింది. అనేక చోట్ల 40 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో వేసవిలో దాహాన్ని తీర్చుకోవడం కోసం మాత్రమే కాకుండా శరీరం కోల్పోయిన ద్రవాలు, ఎలక్ట్రోలైట్స్‌ను భర్తీ చేసేందుకు కూడా ఈ సీజన్‌లో జ్యూస్‌లను తాగాల్సి ఉంటుంది. జ్యూస్‌లను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే వేసవిలో చాలా మంది హైడ్రేషన్ కోసం తాగే జ్యూస్‌లలో పుచ్చకాయ జ్యూస్ ఒకటి. ఇవి ఈ సీజన్‌లో అధికంగా లభిస్తాయి కనుక చాలా మంది వీటిని నేరుగా తినడంతోపాటు జ్యూస్‌గా చేసుకుని కూడా తీసుకుంటారు. అలాగే వేసవిలో చెరకు రసాన్ని కూడా చాలా మంది సేవిస్తుంటారు. అయితే పుచ్చకాయల రసం, చెరకు రసంలలో ఏది ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది, ఎందులో పోషకాలు అధికంగా ఉంటాయి.. అన్న వివరాలను పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.



### రెండింటినీ తాగాలి..

వేసవిలో దాహాన్ని తీర్చుకోవడం కోసం చాలా మంది జ్యూస్‌లను తాగుతుంటారు. వేసవి కాలంలో శరీరంలోని ద్రవాలను సమతుల్యం చేసి హైడ్రేషన్ కోసం జ్యూస్‌లను తాగాల్సి ఉంటుంది. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవడం ద్వారా దాహాన్ని తీర్చుకోవడం మాత్రమే కాకుండా పోషకాలను కూడా పొందవచ్చు. వేసవి వేడిని తగ్గించడంలో మార్కెట్‌లో అనేక రకాల జ్యూస్‌లు అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ చెరకు రసం, పుచ్చకాయ రసం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. వీటిల్లో పోషకాలు, ఎలక్ట్రోలైట్స్, నీటి శాతం ఎక్కువగా ఉండడమే ఇందుకు కారణమని చెప్పవచ్చు. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. శరీర ఉష్ణోగ్రతను తగ్గించి చల్లదనాన్ని అందిస్తాయి. అలాగే అనేక పోషకాలను పొందవచ్చు. అయితే ఈ రెండు జ్యూస్‌లలో దేన్ని తాగాలి అని ప్రశ్నిస్తే.. అందుకు పోషకాహార నిపుణులు రెండింటినీ తాగాలని సూచిస్తున్నారు. ఇవి అనేక లాభాలను అందిస్తాయి కనుక ఒకసారి ఒక జ్యూస్‌ను, మరొకసారి మరొక జ్యూస్‌ను తాగితే ఎక్కువ లాభాలు ఉంటాయని చెబుతున్నారు.

పోషకాలపై తయారీ విధానం ప్రభావం..

జ్యూస్‌లను తయారు చేసే విధానం వాటి పోషక విలువలపై ప్రభావం చూపిస్తుంది. కోల్డ్ ప్రెస్ పద్ధతిలో జ్యూస్ తీస్తే వాటిల్లో పోషకాలే అధికంగా ఉంటాయి. అయితే కొంత ఫైబర్ తగ్గుతుంది. చెరకు రసాన్ని ప్రత్యేక యంత్రాల ద్వారా తీస్తారన్న విషయం తెలిసిందే. ఇది కోల్డ్ ప్రెస్ విధానాన్ని పోలి ఉంటుంది. అందువల్ల చెరకు సహజసిద్ధమైన రుచి రసంలోనూ లభిస్తుంది. అలాగే అనేక పోషకాలను పొందవచ్చు. ఇక పుచ్చకాయ ముక్కలను గ్రైండ్ చేసి రసాన్ని తీస్తారు. అందువల్ల ఫైబర్ కొంత వరకు నిల్వ ఉంటుంది. ఈ రసంలో విటమిన్ ఎ, సి, లైకోపీన్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఐసీఎంఆర్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) తెలిపిన ప్రకారం చెరకు రసంలో సహజ చక్కెరలు, ఎలక్ట్రోలైట్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అయితే అత్యంత శుభ్రమైన ప్రదేశంలో రసాన్ని తీస్తేనే ప్రయోజనం ఉంటుంది. ఇక పుచ్చకాయ రసంలో నీటి శాతం అధికంగా ఉంటుంది. అందువల్ల శరీరానికి ద్రవాలు చాలా త్వరగా లభిస్తాయి. డీహైడ్రేషన్ సమస్య త్వరగా తగ్గుతుంది.

### చెరకు రసాన్ని బాగా చల్లగా చేసి తాగవచ్చు..

చల్లదనం విషయానికి వస్తే చెరకు రసం శరీరానికి తక్షణ శక్తిని అందించడమే కాకుండా చల్లదనాన్ని ఇస్తుంది. దీని వల్ల వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండ వేడి నుంచి రక్షణ పొందవచ్చు. శరీరంలోని వేడి తగ్గుతుంది. శాస్త్రవేత్తల పరిశోధనల్లో తేలిన ప్రకారం చెరకు రసాన్ని చాలా కనిష్ట ఉష్ణోగ్రతల వరకు, అంటే 15 డిగ్రీల వరకు చల్లబరిచినా అందులో ఉండే పోషకాలు తగ్గవు. రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్ జర్నల్ తెలిపిన ప్రకారం చల్లగా తీసుకునే చెరకు రసం వేసవిలో డీహైడ్రేషన్‌ను తగ్గించేందుకు ఎంతగానో పనిచేస్తుందని తెలిపారు. పుచ్చకాయలో 90 శాతం నీరు ఉంటుంది కనుక ఇది శరీరాన్ని సహజంగానే చల్లబరుస్తుంది. అందువల్ల ఈ విషయంలో రెండు జ్యూస్‌లలోనూ దేన్నయినా తీసుకోవచ్చు.

### రెండూ మేలు చేస్తాయి..

ఈ రెండు జ్యూసుల చల్లదనం వ్యక్తి శరీర నిర్మాణం, పోషకాలను గ్రహించే సామర్థ్యం, జ్యూస్ తాజాదనంపై ఆధారపడి ఉంటుంది. అలాగే పంట పెంపకంలో ఉపయోగించిన నీటి నాణ్యత కూడా పోషక విలువలను ప్రభావితం చేస్తుంది. హైడ్రేషన్ పరంగా చెరకు, పుచ్చకాయ రసాలు రెండూ శరీరానికి అవసరమైన నీరు, ఎలక్ట్రోలైట్స్‌ను అందిస్తాయి. బయట పని చేసే వారు వేడి కారణంగా శరీరంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా భర్తీ చేసుకోవడానికి ఈ జ్యూసులు ఉపయోగపడతాయి. న్యూట్రియెంట్స్ అనే జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన ప్రకారం ఈ రెండు రసాలు కూడా శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడతాయి. ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే, చెరకు రసం శక్తిని పెంచే గుణం కలిగి ఉంటుంది. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల వల్ల వచ్చే అలసటను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. అలాగే చెరకు రసంలో ఉన్న ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో ఉపయోగపడుతుంది. పుచ్చకాయ రసం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, వాపులను తగ్గించడం, చర్మానికి తగిన హైడ్రేషన్ అందించడం వంటి ప్రయోజనాలను కలిగి ఉంటుంది.

### శరీర అవసరాలను బట్టి తాగాలి..

ఏ జ్యూస్‌ను ఎంచుకోవాలనే విషయంలో శరీర అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి. బయట నుంచి వచ్చి తక్షణ శక్తి అవసరమైతే చెరకు రసం మంచిది. కానీ శరీరాన్ని చల్లబరచడం, హైడ్రేషన్ కోసం పుచ్చకాయ రసం ఉత్తమ ఎంపిక. అత్యుత్తమ ప్రయోజనాల కోసం ఈ రెండు రసాలను మితంగా తీసుకోవడం అవసరం. సరైన మోతాదు, సమయం కోసం పోషక నిపుణులు లేదా డైటిషియన్‌ను సంప్రదించడం మంచిది. ఇంకా ఇప్పటికే ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లేదా మందులు తీసుకుంటున్నవారు ఈ రసాలను తీసుకునే ముందు వైద్యులను సంప్రదించాలి. ఎందుకంటే ఇవి మందుల ప్రభావాన్ని మార్చే అవకాశం ఉంటుంది. వేసవిలో సహజ పానీయాలను పరిశుభ్రంగా, తాజాగా తీసుకోవడం ద్వారా గరిష్ఠ ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. వేసవి వేడిని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే హైడ్రేషన్ కోసం సరైన పానీయాల వినియోగానికి ముందస్తు ప్రణాళిక అవసరమని వైద్యులు చెబుతున్నారు.

## పిండి పదార్థాలను తినడం పూర్తిగా మానేస్తే ఏమవుతుంది..?



కార్బోహైడ్రేట్లు శరీరానికి ప్రధాన శక్తి వనరు. రోజువారీ పనులను చేయడానికి అవసరమైన ఎనర్జీని ఇవే అందిస్తాయి. వీటిని తీసుకున్నప్పుడు అవి మొదట జీర్ణవ్యవస్థలో విచ్ఛిన్నమై గ్లూకోజ్‌గా మారి రక్తంలో కలుస్తాయి. దీనినే బ్లడ్ షుగర్ అని అంటారు. తర్వాత శరీరం ఇన్సులిన్‌ను విడుదల చేసి ఆ గ్లూకోజ్‌ను కణాలకు చేరవేసి శక్తిగా ఉపయోగిస్తుంది. అదనంగా ఉన్న గ్లూకోజ్‌ను కాలేయం, కండరాల్లో నిల్వ చేస్తుంది. అవి కూడా నిండిపోయినప్పుడు, మిగిలిన గ్లూకోజ్‌ను కొవ్వుగా మారుస్తుంది. అందువల్ల పిండి పదార్థాలను అధికంగా తీసుకుంటే బ్లడ్ షుగర్ పెరగడం, ఫ్యాట్ నిల్వ కావడం జరుగుతుంది. ఈ కారణాలతోనే చాలా మంది కార్బ్స్ (పిండి పదార్థాలు) తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే కార్బ్స్‌ను పూర్తిగా మానేయడం లేదా చాలా తక్కువగా తీసుకోవడం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు చూపే అవకాశం ఉంది. శరీరం తక్షణ గ్లూకోజ్‌పై ఆధారపడటం నుంచి కొవ్వును శక్తిగా ఉపయోగించే విధానానికి మారుతుంది. ఈ మార్పు వల్ల కొన్ని లాభాలు ఉన్నప్పటికీ, కొన్ని దుష్ప్రభావాలు కూడా కనిపించవచ్చని వైద్యులు చెబుతున్నారు.తక్కువ కార్బ్ ఆహారాలు

### శరీరంలోని శక్తి నిల్వ గ్లైకోజెన్..

కాలేయం, కండరాల్లో కార్బోహైడ్రేట్లు గ్లైకోజెన్ రూపంలో నిల్వ ఉంటాయి. ప్రతి గ్రాము గ్లైకోజెన్‌తో సుమారు మూడు గ్రాముల నీరు కూడా నిల్వ ఉంటుంది. కార్బ్స్ తగ్గించినప్పుడు ఈ నిల్వలు ఒకటి నుంచి రెండు రోజుల్లో తగ్గిపోతాయి. దీనివల్ల మొదట బరువు త్వరగా తగ్గినట్లుగా అనిపిస్తుంది. కానీ ఇది నీటి కోత కారణంగా జరుగుతుంది. నీటి లోపం వల్ల డీహైడ్రేషన్ వచ్చే ప్రమాదం ఉంది. అలాగే ఈ దశలో ఎనర్జీ కూడా తగ్గుతుంది. గ్లైకోజెన్ నిల్వలు తగ్గిన తర్వాత శరీరం కొవ్వు నుంచి కీటోన్స్‌ను ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది. దీనిని కీటోసిస్ అంటారు. ఈ దశలో శరీరం కొవ్వును ప్రధాన శక్తిగా ఉపయోగిస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అయితే ప్రారంభంలో కీటో ఫ్లూ అని పిలిచే లక్షణాలు కనిపిస్తాయి. అలసట, మలబద్ధకం, నిద్రలేమి వంటి సమస్యలు వస్తాయి. మెదడు ఎక్కువగా గ్లూకోజ్‌ను ఉపయోగిస్తుంది. కానీ కార్బ్స్ తగ్గించినప్పుడు మొదటి వారంలో ఏకాగ్రత లోపం, మతిమరుపు, చిరాకు వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనినే బ్రెయిన్ ఫాగ్ అంటారు. అయితే రెండు వారాల తర్వాత శరీరం కీటోన్స్‌ను సరిగ్గా వినియోగించడం నేర్చుకుంటుంది. దీంతో మళ్లీ మెదడు పనితీరు మెరుగవుతుంది.

### ఈ సమస్యలు వచ్చే అవకాశం..

కార్బ్స్ తగ్గించడం వల్ల బ్లడ్ షుగర్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇన్సులిన్ సున్నితత్వం మెరుగవుతుంది. దీనివల్ల ఆకలి తగ్గి, స్వీట్ తినాలనే కోరిక కూడా తగ్గుతుంది. దీర్ఘకాలంలో డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. అయితే గ్లైకోజెన్ తగ్గడం వల్ల నీరు, ఎలక్ట్రోలైట్స్ కూడా తగ్గిపోతాయి. దీంతో కండరాల్లో నొప్పులు, ముడుచుకోవడం, క్రాంప్స్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా రాత్రిపూట లేదా వ్యాయామం సమయంలో ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. అందుకే పొటాషియం, మెగ్నీషియం ఉన్న ఆహారం తీసుకోవడం అవసరం. ఇక కార్బ్స్ తగ్గించడం వల్ల ఇన్సులిన్ స్థాయిలు తగ్గి, గ్రాజూరా వంటి సమస్యల్లో కొంత ఉపశమనం లభిస్తుంది. అయితే ఒక్కసారిగా కార్బ్స్‌ను ఎక్కువగా తగ్గిస్తే కార్టిసోల్ పెరిగి ఒత్తిడి పెరగవచ్చు. దీని ప్రభావంగా జుట్టు రాలడం, నిద్ర సమస్యలు రావచ్చు. థైరాయిడ్ పనితీరు కూడా కొంత మందగించవచ్చు. కార్బోహైడ్రేట్స్ ను తగ్గించడం మంచిదే అయినప్పటికీ వీటిని పూర్తిగా మానేయడం కన్నా సమతుల్యంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు

## కైకలూరు నందు శ్రీకృష్ణ హెల్త్ కేర్ సెంటర్ హాస్పిటల్ ని ప్రారంభించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ,ఏ పి ఎల్ ఎల్ సి చైర్మన్ మంతెన రామరాజు ప్రారంభించడం జరిగింది .



ఏలూరు జిల్లా ,కైకలూరు ,ఏప్రిల్ 13 (స్థానిక కైకలూరు నందు శ్రీకృష్ణ హెల్త్ కేర్ సెంటర్ నూతన హాస్పటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏలూరు



నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) , తెలుగుదేశం పార్టీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు మరియు ఏపీ ఎల్ ఎల్ సి . చైర్మన్ మంతెన రామరాజు , ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ కృష్ణ హెల్త్ కేర్ యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంలో ఘనంగా 'స్వచ్ఛ రథం' వాహన ప్రారంభోత్సవం




ఏలూరు జిల్లా ,పోలవరం ,ఏప్రిల్ 13 పోలవరం మండల కేంద్రంలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేయబడింది. 'స్వచ్ఛ రథం' వాహనాన్ని ఘనంగా ప్రారంభిస్తూ ప్రజలకు శుభ్రమైన పరిసరాలను అందించాలనే సంకల్పాన్ని నాయకులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ ట్రైకార్ (ఏపీ టి ఆర్ ఐ సి ఓ ఆర్) చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గౌరవనీయులు శ్రీ బొరగం శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలు మరియు పట్టణాల్లో పరిశుభ్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించేందుకు ఈ 'స్వచ్ఛ రథం' ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పరిసరాల స్వచ్ఛతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో శుభ్రమైన వాతావరణాన్ని సృష్టించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.అలాగే పోలవరం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తాము నిరంతరం కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందనను రాబట్టింది.ఈ వేడుకలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ కార్యవర్గ సభ్యులు గుబ్బా రాంబాబు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.'స్వచ్ఛ రథం' ప్రారంభం ద్వారా పోలవరం ప్రాంతంలో పరిశుభ్రతకు కొత్త ఊపు లభించనుంది. ఇది ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

ఏలూరు జిల్లా ,కైకలూరు ,,ఏప్రిల్ 1313/04/2026 ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్



కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ముదినేపల్లి మండలం చిగురుకోట గ్రామములో రావి శ్రీలలిత మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు క్రీ.శే. దేవినేని హనుమంతరావు – సత్యవతి జ్ఞాపకార్థం వారి కుమారుడు దేవినేని వెంకటరత్నం శ్రీమతి రజనీకుమారి అర్థిక సహాయంతో విద్యార్థుల త్రాగునీరు కొరకు నిర్మించిన ఆర్ ఓ . ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఆర్వో . ప్లాంటును నిర్మించిన దాతలు వెంకటరత్నం ని



అభినందించారు. అలాగే సమాజానికి మరింత సహాయపడాలని అన్నారు. ఆర్ ఓ . ప్లాంటు నిర్వహణ కొరకు పాఠశాల సిబ్బందిలో ఒకరిని నియమించాలని పాఠశాల యాజమాన్యాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ . నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ అభివృద్ధిని విస్మరిస్తే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం తప్పదు-రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ హెచ్చరిక

కేంద్రీకృత అభివృద్ధితో సీమకు అన్యాయం : తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి



తాడిపత్రి :ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి కేంద్రీకరణ పేరుతో రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను పాలకులు తాకట్టు పెడుతున్నారని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి తీవ్రంగా విమర్శించారు.మీడియా వేదికగా ఆయన స్పందిస్తూ..దశాబ్దాలుగా రాయలసీమ నదుల ప్రవాహాన్ని, సాగునీటి ప్రాజెక్టులను అడ్డుకున్న పాలకులు, ఇప్పుడు రాజధాని విషయంలోనూ అదే వివక్షను ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు.అధికారం మారిన ప్రతిసారీ రాజధాని చట్టాలను మారుస్తూ,కేవలం మధ్యకోస్తా ప్రాంత అభివృద్ధిపైనే పాలకులు దృష్టి సారిస్తున్నారని నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరు "అమరావతే రాజధాని" అని, మరొకరు "విశాఖే రాజధాని" అంటూ నాటకాలు ఆడుతూ రాయలసీమకు దక్కాల్సిన న్యాయమైన వాటాను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.అభివృద్ధి కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా,రాయలసీమకు కూడా నిధులు, పరిశ్రమలు కేటాయించి ఈ ప్రాంత వాసుల ఆత్మగౌరవాన్ని కాపాడాలనీ,సీమ రైతాంగానికి దక్కాల్సిన సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి,నీటి ప్రవాహం సీమ గడ్డను తాకేలా చర్యలు తీసుకోవాలనీ,ప్రధాన రాజకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయాల కోసం సీమ ప్రజల భవిష్యత్తుతో ఆడుకోవద్దని, ఈ ప్రాంతానికి దక్కాల్సిన నిధులను అడ్డుకోవద్దని డిమాండ్ చేశారు.రాయలసీమకు న్యాయం జరగని పక్షంలో,ప్రజల నుండి స్వచ్ఛందంగా "ప్రత్యేక రాయలసీమ రాష్ట్రం" నినాదం వస్తుందని, అది రాష్ట్ర విభజన దిశగా దారితీసే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.పాలకులు ఇప్పటికైనా కళ్లు తెరిచి సీమ అభివృద్ధికి కట్టుబడాలని కోరారు.

## ముఖ్యమంత్రి పుట్టినరోజున రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి.. టీడీపీ సీనియర్ నాయకుడు చౌలం మల్లికార్జున



కళ్యాణదుర్గం ఏప్రిల్ 13ఎమ్మెల్యే అమిలినేని ఆధ్వర్యంలో ఈ నెల 20న ప్రజావేదికలో మెగా రక్తదాన శిబిరంరక్తదాతలకు 3 లక్షల ప్రమాద భీమా సౌకర్యంభారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు, అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్న ఎమ్మెల్యేఈ నెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారని ఇందులో రెడ్ క్రాస్, బసవతారకం ఆసుపత్రి వారు పాల్గొంటున్నారని నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని టీడీపీ సీనియర్ నాయకుడు మోరెపల్లి చౌలం మల్లికార్జున పేర్కొన్నారు.నేడు ప్రజావేదిక నందు టీడీపీ సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మండల పార్టీ అధ్యక్షులు టీఆర్ తిప్పేస్వామి, ధనుంజయ, శివన్న, పట్టణ అధ్యక్షుడు మాదినేని మురళి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, క్లస్టర్ ఇంచార్జ్ మురళి, నాయకులు సిద్దరెడ్డి, దొణస్వామి, రాములు మీడియా సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా చౌలం మల్లికార్జున మాట్లాడుతూ రేపటి రోజున భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 135వ జయంతిని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అంబేడ్కర్ భవన నిర్మాణానికి రేపటి రోజున భూమిపూజ చేయడం జరుగుతుందన్నారు.అలాగే ఈ నెల 20న ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలతో పాటు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వాహిస్తున్నారని, రక్తదాతలు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా విరివిగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణధాతలు కావాలని, రక్తం ఇచ్చే ప్రతి ఒక్కరికి కూడా ప్రమాద భీమా సౌకర్యం 3 లక్షల రూపాయలు వర్తిస్తుందని ప్రతి గ్రామం నుంచి యువకులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి గతంలో యువ నాయకులు లోకేష్ బాబు పుట్టినరోజున ఇచ్చిన రక్తం కంటే ఎక్కువ యూనిట్లు అందించాలని పిలుపునిచ్చారు..

## వైసీపీ సీనియర్ నేత ఆకులేడు రామచంద్రారెడ్డి కన్నుమూత..

నివాళులర్పించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



కళ్యాణదుర్గం ఏప్రిల్ 13:వైసీపీ సీనియర్ నాయకులు, గార్లదిన్నె మండలం ఆకులేడు గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని స్థానిక నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.రామచంద్రారెడ్డి మరణవార్త తెలుసుకున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య.. ఆకులేడు గ్రామానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామచంద్రారెడ్డి మొదటి నుంచి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని, నిబద్ధత గల నాయకుడిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని రామచంద్రారెడ్డికి కన్నీటి వీడ్కోలు పలికారు.

## మాంచో ఫెర్రర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తలారి రంగయ్య, వై. విశ్వేశ్వరరెడ్డి



కళ్యాణదుర్గం ఏప్రిల్ 13:రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌ను మాజీ ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురంలోని ఆర్డీటీ ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరిగింది.గతంలో ఆర్డీటీ సంస్థకు సంబంధించి



నిలిచిపోయిన ఎఫ్‌సీఆర్ఏ (ఎఫ్ సి ఆర్ ఏ) లైసెన్స్ పునరుద్ధరణ (రెన్యువల్ ) కోసం తలారి రంగయ్య, వై. విశ్వేశ్వరరెడ్డి విశేష కృషి చేశారు. ఈ క్రమంలో సంస్థకు ఎదురైన సాంకేతిక ఇబ్బందులను తొలగించి, రెన్యూవల్ అయ్యేలా వారు చేసిన పోరాటాన్ని మాంచో ఫెర్రర్ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. జిల్లాలో ఆర్డీటీ సాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలపై ఈ సందర్భంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థం శ్రీ రామస్వామి వారి విగ్రహాల జలాధివాస మహోత్సవం




నెల్లిమర్ల ఏప్రిల్ 13 రామతీర్థం చారిత్రాత్మక పుణ్యక్షేత్రంలో గతంలో అపవిత్రతకు గురైన (శిరచ్ఛేదం జరిగిన) శ్రీ కోదండ రామస్వామి పాత శిలా విగ్రహాల జలాధివాస (నిమజ్జనం) కార్యక్రమం ఈరోజు భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది.వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం ఈ విగ్రహాలను డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కోటిపల్లి వద్ద గల పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనం చేయనున్నారు.ఈ సందర్భంగా రామతీర్థం నుండి కోటిపల్లికి బయలుదేరిన స్వామివారి విగ్రహాల భారీ శోభాయాత్రలో నెల్లిమర్ల ఎమ్మెల్యే




లోకం నాగ మాధవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు,విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు,ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుడిటి ఈశ్వరరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ,గతంలో జరిగిన దురదృష్టకర సంఘటనలో దెబ్బతిన్న స్వామివారి విగ్రహాలను శాస్త్రోక్తంగా గోదావరి నదిలో జలాధివాసం చేయడం మన ధర్మమని తెలిపారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ,ఆగమ శాస్త్రం ప్రకారం ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. రామతీర్థం క్షేత్ర పవిత్రతను కాపాడటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.ఉదయం 6 గంటల నుండి రామతీర్థం దేవస్థానంలో భజన కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ యాత్ర, భక్తులజయజయధ్వానాల మధ్య కోటిపల్లికి బయలుదేరింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల నుంచి ప్రాణహాని.. రక్షణ కల్పించండి: ఎస్పీని ఆశ్రయించిన ప్రేమ జంట



: తమ ప్రేమ పెళ్లికి పెద్దల నుంచి ముప్పు పొంచి ఉందని, తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఒక ప్రేమ జంట జిల్లా ఎస్పీని ఆశ్రయించింది. సోమవారం కడప నగరంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చాపాడు మండలానికి చెందిన సుమంత్, స్రవంతి తమ గోడును వెళ్లబోసుకున్నారు.తమ ఇద్దరికీ మేజర్ వయస్సు ఉందని, ఇష్టపూర్వకంగానే రాయచోటి బైపాస్ రోడ్డులోని రామాలయంలో నిరాడంబరంగా వివాహం చేసుకున్నామని వారు తెలిపారు. అయితే, ఈ వివాహం ఇష్టం లేని కుటుంబ సభ్యుల నుండి తమకు ప్రాణహాని ఉందని, వారు తమను వెంటాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ ప్రాణాలకు రక్షణ కల్పించి,సురక్షితంగా బ్రతికేలా చూడాలని పోలీసులను వేడుకున్నారు.

## స్మశాన వాటికలను ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



మైదుకూరు, మండల పరిధిలోని మిట్టమానుపల్లె మరియు నంద్యాలంపేట గ్రామ పంచాయతీల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన స్మశాన వాటికలను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సోమవారం ఘనంగా ప్రారంభించారు.మొత్తం రూ. 20 లక్షల



వ్యయంతో నిర్మించిన ఈ వైకుంఠధామాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని,ఉపాధి హామీ నిధులతో ప్రజలకు ఉపయోగపడే పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.వి. శ్రీధర్ నాయుడు,తహసిల్దార్ నరేంద్ర రాజ నరసింహ,ఉపాధి ఏపీవో రామచంద్రారెడ్డి,ఈసీ ప్రతాప్,టెక్నికల్ అసిస్టెంట్లు విశ్వనాథరెడ్డి,సురేష్,భైరవ,రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్లు,స్థానిక టీడీపీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విజయవాడ సింగ్ నగర్ పైపుల్ రోడ్ సెంటర్లో ఉన్న శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ పార్టీ

విజయవాడవిజయవాడ సింగ్ నగర్ పైపుల్ రోడ్ సెంటర్లో ఉన్న శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో ఫేర్వెల్




పార్టీ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ టి సాంబశివరావు,అనసూయ దేవి మాట్లాడుతూ ఈ స్కూల్లో 2001లో ప్రారంభించడం జరిగిందని, అప్పటినుండి ఇప్పటివరకు పదో తరగతి విద్యార్థులు 100 శాతంతో ఉత్తీర్ణులు అవుతున్నారని, చదువులో వెనకబడిన విద్యార్థులను వారికి ఏ సబ్జెట్ పై డల్ గా ఉన్నారో వాటిని ఇంప్రూవ్ చేసి నూటికి నూరు శాతం వచ్చే విధంగా తీర్చి దిద్దుతాం మన్నారు.విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు కబడ్డీ,కోకో, క్యారమ్స్,డాన్స్, కరాటే మరియు తదితర గేమ్స్ లు అన్ని కూడా నేర్పించడం జరుగుతుంది. గత సంవత్సరం ఈనాడు క్విజ్ కాంటెస్ట్ లో ఎస్ ఐ,





క్విజ్, డ్రాయింగ్ లో ప్రథమ బహుమతులు రావటం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం కూడా మా విద్యార్థిని విద్యార్థులు ఎంతో కష్టపడి ప్రతి ప్రోగ్రాం లోనూ పాటిస్పేట్ చేస్తారన్నారు. విజయవాడలోని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఒకసారి మా స్కూల్ ను విజిట్ చేసి, మా మా విద్యార్థుల ఉన్నతిని గమనించి మా కృష్ణవేణి స్కూల్ లో జాయిన్ చేయవలసిందిగా కోరుచున్నామన్నారు.

## నైజీరియాలో గురి తప్పిన వైమానిక దాడి!

సంతపై బాంబు - 100 మందికి పైగా మృతి



అబుజా : నైజీరియాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఈశాన్య ప్రాంతంలోని యోబే రాష్ట్రంలో ఉగ్రవాదుల స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని సైన్యం జరిపిన వైమానిక దాడి విఫలమై, వారపు సంతపై బాంబు పడటంతో 100 మందికి పైగా గ్రామస్థులు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జిలి గ్రామంలో సంత జరుగుతున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకారం, ఈ దాడిలో 100 మందికి పైగా మరణించగా, రాయిటర్స్ నివేదికల ప్రకారం సంఖ్య 200 దాటినట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి. మృతుల్లో మహిళలు, పిల్లలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. నైజీరియా వైమానిక దళం తమ లక్ష్యం ఉగ్రవాదుల స్థావరం, లాజిస్టిక్స్ కేంద్రాలేనని, "ఖచ్చితమైన దాడి" జరిపినట్లు పేర్కొంది. అయితే, ఈ ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేశ మాజీ ఉపాధ్యక్షుడు అటికు అబుబకర్ ఈ దాడిని ఖండిస్తూ, ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈశాన్య నైజీరియాలో బోకో హరామ్, ఐఎస్‌డబ్ల్యూఏపీ వంటి ఉగ్రవాద గ్రూపులపై సైన్యం చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 2017 నుంచి సైన్యం చేసిన దాడుల్లో జరిగిన పొరపాట్ల కారణంగా వందలాది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు అసోసియేటెడ్ ప్రెస్ అంచనా వేసింది. ఈ తాజా ఘటనపై స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ డిమాండ్ చేసింది.

## తగ్గేదేలే : అమెరికా ఆంక్షలపై ఇరాన్



టెహ్రాన్: నౌకాదళ ఆంక్షలు విధించాలన్న అమెరికా చర్యను ఇరాన్ తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రపంచ చమురు వాణిజ్యానికి జీవనాధారమైన హోర్ముజ్ జలసంధి అమెరికా నౌకాదళానికి 'మృత్యు సుడిగుండం'గా మారుతుందని ఇరాన్ సైనిక ప్రతినిధులు తెలిపారు. ఇరాన్ నుంచి చమురు ఎగుమతులను అడ్డుకోవడానికి ట్రంప్ ప్రభుత్వం నౌకాదళ బలగాలను మోహరిస్తుందన్న వార్తల నేపథ్యంలో ఇరాన్ ఈ విధంగా స్పందించింది. తమ సరిహద్దులను కాపాడుకోవడానికి ఇరాన్ పూర్తిగా సిద్ధంగా ఉందని, అమెరికా చేసే ఎలాంటి రెచ్చగొట్టే చర్యకైనా గట్టిగా ప్రతిస్పందిస్తుందని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రపంచ చమురు సరఫరాలో అధిక భాగం వెళ్లే హోర్ముజ్ జలసంధి ఇరాన్ నియంత్రణలో ఉందని, అక్కడ అమెరికా బలగాలను మోహరించడం ప్రపంచ ఆర్థిక పతనానికి దారితీస్తుందని ఇరాన్ హెచ్చరించింది. ఇరాన్ చమురు ఆదాయాలను పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ట్రంప్ ప్రభుత్వం ఆంక్షలను కఠినతరం చేస్తోంది. ఇందులో భాగంగానే సముద్ర మార్గ సరఫరాలను అడ్డుకోవాలని అమెరికా యోచిస్తోంది. ఇరాన్, అమెరికాల మధ్య తీవ్రమవుతున్న ఈ ఘర్షణ మధ్యప్రాచ్యంలో మరో యుద్ధానికి దారితీసే అవకాశాలను పెంచుతోంది. ఇది ఈ ప్రాంతంలోని ఇతర దేశాలలో కూడా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇదిలా ఉండగా, ఇరాన్ ఓడరేవులపై అమెరికా ఆంక్షల ప్రకటన నేపథ్యంలో ప్రపంచ మార్కెట్లో చమురు ధరలు పెరిగాయి.

## 'ఆధునిక కాలపు హిట్లర్' నెతన్యాహు : టర్కీ



అంకారా: ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును 'ఆధునిక కాలపు హిట్లర్'గా టర్కీ అభివర్ణించింది. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ వ్యాఖ్యలపై ఇరు దేశాల మధ్య పెరుగుతున్న మాటల యుద్ధంపై టర్కీ విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయిల్ సైనిక చర్యలను, పాలస్తీనా సమస్యపై దాని వైఖరిని ఎర్డోగాన్ తీవ్రంగా విమర్శిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా ఇజ్రాయిల్ ప్రభుత్వం ముందుకు రావడంతో ఈ వివాదం మరింత తీవ్రమైంది. ఎర్డోగాన్‌పై ఇజ్రాయిల్ చేసిన విమర్శలకు ప్రతిస్పందనగా, టర్కీ విదేశాంగ మంత్రిత్వ శాఖ నెతన్యాహును నాజీ నియంత హిట్లర్‌తో పోల్చింది. గాజా మరియు మధ్యప్రాచ్యంలో జరిగిన మారణకాండలకు నెతన్యాహు సమాధానం చెప్పాల్సి ఉంటుందని కూడా టర్కీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఎర్డోగాన్ వ్యాఖ్యలు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఇజ్రాయిల్ విమర్శించింది. ఈ ప్రాంతంలో శాంతి ప్రయత్నాలను టర్కీ దెబ్బతీస్తోందని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆరోపించింది. ఒకప్పుడు సన్నిహిత రక్షణ, ఆర్థిక సంబంధాలను కలిగి ఉన్న టర్కీ -- ఇజ్రాయిల్ మధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో తీవ్రంగా దిగజారాయి. పాలస్తీనా సమస్యపై ఎర్డోగాన్ తీసుకున్న కఠిన వైఖరి మధ్యప్రాచ్య దేశాలలో టర్కీకి పలుకుబడిని పెంచినప్పటికీ, అది ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను పూర్తిగా దెబ్బతీసింది. ఈ మాటల యుద్ధం రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచుతూ, మధ్యప్రాచ్య రాజకీయాలను మరింత సంక్లిష్టతరం చేస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## తూర్పు పసిఫిక్‌లో అక్రమ మాదకద్రవ్యాల పడవలపై అమెరికా దాడి : ఐదుగురు మృతి



వాషింగ్టన్ : తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో మాదక ద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తున్నాయనే ఆరోపణలపై అమెరికా సైన్యం రెండు పడవలను బాంబులతో పేల్చేసింది. దీంతో పడవలో ఉన్న ఐదుగురు మృతి చెందారు. ఒకరు ప్రాణాలతో బయటపడ్డారు అని అమెరికా సైన్యం ఆదివారం వెల్లడించింది. ట్రంప్ ప్రభుత్వం ఒకవైపు అక్రమ మాదక ద్రవ్యాల రవాణా నౌకలపై దాడులు చేస్తూనే.. మరోవైపు ఇరాన్ ఓడరేవులపై నావికా దిగ్బంధనానికి సన్నాహాలు చేస్తోంది. గత ఏడాది సెప్టెంబర్ నుంచి అమెరికా నార్కో టెర్రరిస్టులపై దృష్టి పెట్టింది. అక్రమ మాదక ద్రవ్యాల్ని రవాణా చేసేవారికి లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. ఇప్పటివరకు అమెరికా దాడుల్లో 168 మంది మృతి చెందారు. అక్రమ మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టడానికి తూర్పు పసిఫిక్, కరేబియన్ సముద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు అమెరికా సైన్యం ప్రకటించింది. అయితే తాజాగా పేల్చేసిన పడవల్లో మత్తుపదార్థాలు ఉన్నాయనడానికి అమెరికా సైన్యం వద్ద ఎలాంటి ఆధారాలు లేవు.

# విస్తరిస్తున్న ప్రచండ వేసవి

ముందే వస్తోంది.. నెమ్మదిగా వెళ్తోంది

గత 60 ఏళ్లలో వేసవికాలం నిడివి 30 రోజులు పెరిగింది

కొన్ని నగరాల్లో మరింత ఎక్కువగా పెరుగుతోంది

బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయ తాజా పరిశోధనలో వెల్లడి



స్పెషల్ డెస్క్: వేసవి వేడి తీవ్రత పెరగటమే కాదు.. వేసవికాలం కూడా ఏటేటా పెరుగుతోంది. మాడు పగిలే ఎండల రోజులు ఏటేటా ముందుగానే ప్రారంభమై, ఆలస్యంగా ముగుస్తూ, మరింత తీవ్రంగా మారుతున్నాయి. వేసవి రోజుల సంఖ్య 1960 నాటి కంటే 2023 మధ్యలో సుమారు 30 రోజులు పెరి గిందని కెనడాలోని బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయం నిర్వహించిన తాజా పరిశోధనలో వెల్లడైంది. భూమధ్య రేఖ కు దగ్గరి దేశాల్లో 6 దశాబ్దాల క్రితంతో పోలిస్తే వేసవి కాలాలు ముందుగానే కాక మరింత ఆకస్మికంగా వస్తున్నాయని, ఎక్కు వ కాలం కొనసాగుతున్నాయని, వేడితీవ్రత ఏటేటా మరింత పెరుగుతోందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. వాతావరణంలో వేగవంతమైన మార్పులు చోటుచేసుకోవటం వల్ల ప్రతికూల పరిస్థితులకు అనుగుణంగా మారే శారీరక సామర్థ్యాన్ని ఇది దెబ్బతీస్తోంది.

### 1990 తర్వాత ఎక్కువ

ఈ తాజా అధ్యయనం వివరాలు 'ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్ లెటర్స్'లో ప్రచురితమయ్యాయి. వేసవి రోజుల సంఖ్య తొలుత భూమిపై పెరిగాయి. ఆ తర్వాత సముద్రంలోనూ పెరిగాయి. 1961--2023 మధ్యకాలంలో, మధ్య అక్షాంశాలలోని భూభాగాలు, తీర ప్రాంతాలు, సముద్రాల్లో ప్రతి సంవత్సరం వేసవికాల వ్యవధి పెరిగింది. తొలి 3 దశాబ్దాల కంటే ఆ తర్వాత మరింత పెరిగింది. 1990--2023 మధ్యలో వేసవి కాలం నిడివి పెరుగుదల సగటు రేటు సుమారుగా దశాబ్దానికి ఆరు రోజులు. అంటే.. 1990తో పోలిస్తే 2023లో వేసవి సుమారు 20 రోజులు ఎక్కువ.

### కొన్ని నగరాల్లో మరీ ఎక్కువ

వేసవికాలం కొన్ని నగరాల్లో సంవత్సరానికి ఒక రోజు కంటే ఎక్కువగా పెరుగుతోంది. ఉదాహరణకు సిడ్నీ (ఆస్ట్రేలియా)లో ప్రతి దశాబ్దానికి వేసవికాలం 14.8 రోజుల చొప్పున పెరుగుతోంది. అంటే 1990లో 80 రోజులుగా ఉన్న వేసవికాలం ఇప్పుడు సుమారు 130 రోజులకు చేరుకుంది. మిన్నియాపాలిస్ (అమెరికా)లో ప్రతి దశాబ్దానికి 9.3 రోజులు, టొరంటో (కెనడా)లో 8 రోజులు పెరుగుతోంది. వేసవిలో వేడి అంతకంతకూ పెరగడం వల్ల మధ్య అక్షాంశ దేశాల్లోని మనుషుల్లో వేడికి తట్టుకునే శారీరక సామర్థ్యం క్షీణించొచ్చు. పగలు, రాత్రి వేళల్లో శరీరాన్ని చల్లబరచుకోవడానికి మరింత శక్తి అవసరం కావొచ్చని అధ్యయనం పేర్కొంది. ఈ పెరిగే వేసవి తీవ్రత ప్రతికూల ప్రభావం పంటలపై కూడా ఉంటుంది. వసంతకాలం నుంచి వేసవికి, వేసవి నుంచి శరదృతువుకు వాతావరణం మారే దశల్లో వేగం పెరిగింది. దీంతో, వేసవి వేడి తీవ్రత కూడా పెరుగుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. ఈ మార్పులపై ఆధారపడిన వ్యవస్థలకు సర్దుబాటు చేసుకోవడానికి సమయం తక్కువగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. ప్రజలు అధిక ఉష్ణోగ్రతలకు ఇంకా అలవాటు పడని సీజన్ ప్రారంభ రోజుల్లోనే ప్రాణాంతకమైన వడగాలులకు దారితీయొచ్చని హెచ్చరిస్తున్నారు.

# చర్చల వైఫల్యం వెనక... ఐదు కారణాలు!



అమెరికా, ఇరాన్ నడుమ ఎంతో ఆశావహంగా మొదలైన శాంతి చర్చలు విఫలం కావడం అంతర్జాతీయ సమాజాన్ని తీవ్ర నిరాశలో ముంచెత్తింది. ఈ వైఫల్యం వెనక పలు కారణాలున్నట్టు అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. వాటిలో ప్రధానమైనవి... 1. అటు అమెరికా, ఇటు ఇరాన్ తమ ప్రాధాన్యాలకే కట్టుబడి ఉండాలనే మొండి పట్టుదలతో ఇస్లామాబాద్‌లో అడుగుపెట్టాయి. ఎవరూ తమ డిమాండ్ల నుంచి ఇసుమంతైనా వెనక్కు తగ్గలేదు. అవతలి వారి వాదనలకు ఏ మాత్రమూ విలువ ఇవ్వలేదు. చర్చలు వైఫల్యానికి ఈ వైఖరే ప్రధాన కారణంగా నిలిచింది. యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని తక్షణం, శాశ్వతంగా ఆపేయాలని అమెరికా డిమాండ్‌కు ఇరాన్ ససేమిరా అంది. విద్యుదుత్పత్తి అవసరాల నిమిత్తం యురేనియం శు ద్ధి కార్యక్రమాన్ని కొనసాగించి తీరతామని కరాఖండిగా చెప్పింది. 2. చర్చలన్నాక అగ్రరాజ్యాధినేత అయినా నోరు అదుపులో పెట్టుకోవాలి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దౌత్యధర్మాన్ని పూర్తిగా విస్మరించారు. ఇరాన్ బృందం పాక్‌లో కాలుమోపాక కూడా కాక పెంచేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలకు దిగారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మునుపెన్నడూ ఉపయోగించని శక్తిమంతమైన ఆయుధాలతో మరింత భీకరంగా విరుచుకుపడతామంటూ ఆయన పెట్టిన పోస్టులు పరిస్థితిని దిగజార్చాయి. ఓవైపు చర్చలకు పిలిచి మరోవైపు ఇలా బెదిరింపులకు పాల్పడటం ఏ రకమైన దౌత్య నీతి అంటూ అమెరికా ప్రతినిధులను ఇరాన్ బృందం నిలదీసినట్లు సమాచారం. 3. కాల్పుల విరమణ లెబనాన్‌కూ వర్తిస్తుందని తాము మొదటి నుంచీ చెబుతున్నా చర్చలను బేఖాతరు చేస్తూ ఆ దేశంపై ఇజ్రాయెల్ భీకరంగా దాడులు కొనసాగిస్తుండటం ఇరాన్‌కు సుతరామూ నచ్చలేదు. లెబనాన్‌పై దాడులు చేయకుండా ఇజ్రాయెల్‌ను నిరోధిస్తామని అమెరికా నుంచి ఎలాంటి హామీ రాకపోవడాన్ని ఇరాన్ తీవ్రంగా తప్పుబట్టింది. మధ్యవర్తిగా హుందాగా వ్యవహరించాల్సిన పాక్ కూడా పరిస్థితిని దిగజార్చేలా ప్రవర్తించింది. ఇజ్రాయెల్ జాతి హననానికి పాల్పడుతోందంటూ పాక్ రక్షణ మంత్రి ఆసిఫ్ పోస్టు పెట్టడంతో మండిపడ్డ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ మరింతగా రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేశారు. చర్చలతో తమ దాడులకు సంబంధం లేదంటూ కుండబద్దలు కొట్టారు. 4. అంతర్జాతీయ ఇంధన రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధిని బేషరతుగా తెరవాలని ట్రంప్ డిమాండ్‌చేశారు. షరతుల్లేకుండా దాన్ని తెరవబోమని, చర్చల్లో బేరసారాలకు హోర్ముజ్ తమకు కీలక ఆయుధమని ఇరాన్ ప్రతినిధులు వాదించారు. హోర్ముజ్‌ను తెరవకపోతే ఇరాన్ నాగరికతనే బూడిద చేస్తామన్న ట్రంప్ బెదిరింపులను తీవ్రంగా తప్పుబట్టారు. హోర్ముజ్‌ను తెరవాలంటే ఇరాన్‌పై ఆంక్షలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇందుకు అమెరికా బృందం ఒప్పుకోలేదు. పైగా ఈ విషయంలో ట్రంప్ ధోరణినే గట్టిగా సమరి?థంచింది. హోర్ముజ్ గుండా పయనించే నౌకల నుంచి చార్జీలు వసూలుకు ఇరాన్‌తో కలిసి టోల్ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్న ట్రంప్ ప్రతిపాదనలను ఇరాన్ అంగీకరించలేదు. హోర్ముజ్‌పై తమతో పాటు ఒమన్ పాక్షిక అధికారాలను గుర్తించాలన్న ఇరాన్ డిమాండ్‌కు అమెరికా ఒప్పుకోలేదు. 5. అమెరికా, ఇరాన్ బృందాల మధ్య పరస్పర విశ్వాస లోపం అడుగడుగునా కనిపించింది. హామీలను అవతలి పక్షం పాటిస్తాయా అన్న అనుమానాలు ఇరువైపులా కొట్టొచి?చనట్టు కన్పించాయి. తమ ప్రతిపాదనలు అద్భుతమని అమెరికా చెప్పుకుంటే, అవన్నీ చెత్త షరతులని ఇరాన్ ప్రతినిధులు కుండబద్దలు కొట్టారు.

### ఇక ఏం జరగనుంది?

చర్చల వైఫల్యం తాలూకు తక్షణ ప్రభావం కాల్పుల విరమణపై పడే అవకాశముంది. అమెరికా, ఇజ్రాయెల్ మళ్లీ ఇరాన్‌పై మూకుమ్మడిగా దాడులు ప్రారంభించే ప్రమాదం కన్పిస్తోంది. చర్చలు విఫలమైతే చరిత్ర చూడని స్థాయిలో ఇరాన్‌పై దాడులు తప్పవని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే హెచ్చరించడం తెలిసిందే. అదే జరిగితే ప్రాణ, ఆస్తినష్టం ఏ స్థాయిలో ఉంటుందో ఊహించడం కూడా కష్టమేనని ఆందోళన వ్యక్తమవుతోంది. హోర్ముజ్ జలసంధి తెరచుకోని పక్షంలో అంతర్జాతీయంగా చమురు సంక్షోభం ముదిరే ఆస్కారముంది. తమ వద్ద అణుబాంబు లేని కారణంగానే అమెరికా ఇంతగా దాడులకు దిగుతోందన్న అభిప్రాయంతో ఉన్న ఇరాన్, ఇక అణ్వస్త్ర కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన కొనసాగించే వీలుంది. భారత్‌లో ఇంధన కష్టాలు మరింత పెరిగే అవకాశముంది.

# 'తాత్కాలిక సంధి' దశ!



నలభై రోజులుగా ఇరాన్ పౌరుల్ని భీతావహుల్ని చేస్తూ, ప్రపంచాన్ని సైతం అల్లకల్లోల పరుస్తున్న యుద్ధం తాత్కాలికంగా నిలిచింది. రెండు వారాలపాటు కాల్పుల విరమణ పాటించటానికి అమెరికా, ఇరాన్‌లు అంగీకరించటంతోపాటు దాన్ని పూర్తిస్థాయి విరమణగా మార్చటానికి వీలుగా పరస్పరం చర్చించుకోవాలని నిర్ణయించాయి. పాకిస్తాన్ దౌత్యం వల్లే అంతా సాధ్యపడినట్టు కనిపిస్తున్నా ఇరాన్‌ను బలంగా ప్రభావితం చేయగల చైనా జోక్యమే ఫలించిందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాటలు చూస్తే అర్థమవుతుంది. పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో ఇరుపక్షాల మధ్యా శుక్రవారం జరగబోయే చర్చల ఫలితం ఎలా ఉండబోతుందో అంచనా వేయటం అంత సులభం కాదు. ఎందుకంటే, చర్చలకు ప్రాతిపదికగా అమెరికా విడుదల చేసిన 15 అంశాలకూ, ఇరాన్ ప్రతిపాదిస్తున్న 10 అంశాలకూ మధ్య చాలా విషయాల్లో పొసగటం లేదు. భూమిలో పాతిపెట్టిన 60 శాతం శుద్ధిచేసిన 440.9 గ్రాముల యురేనియంను ఇరాన్ తవ్వి తీయాల్సిందేనని అమెరికా కోరుతుండగా, ఆ విషయంలో రాజీపడబోమంటున్నది ఇరాన్. తమపై ఇన్నేళ్లుగా విధిస్తూవచ్చిన మౌలిక ఆంక్షలనూ, సెకండరీ ఆంక్షలనూ ఎత్తి వేయాలనీ, పశ్చిమాసియా నుంచి అమెరికా సేనలు వైదొలగాలనీ, స్తంభింపజేసిన తమ ఆస్తుల్ని వెనక్కివ్వాలనీ, శాంతి ఒప్పందానికి భద్రతామండలి గ్యారెంటీ ఉండాలనీ ఇరాన్ కోరుతోంది. కాల్పుల విరమణలో లెబనాన్‌పై దాడుల్ని నిలిపేయటం భాగమని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెబుతుండగా, అమెరికా తాజా వైఖరిని అంగీక రిస్తూనే ఇజ్రాయెల్ ఆ దాడులు ఆగబోవంటున్నది. రెండుపక్షాల మధ్య అభిప్రాయ భేదాలు రావటం, అవి ఘర్షణలకు దారితీయటం అసాధారణమేమీ కాదు. ఆ ఘర్షణలు తెచ్చే తీవ్ర ఉద్రిక్తతల వల్ల సంధి కుదరటం ఓ పట్టాన సాధ్యపడదు. కాల్పుల విరమణ ప్రకటన వెలువడి ఏడెనిమిది గంటలు గడిచినా పశ్చిమాసియాలో క్షిపణి దాడులు, బాంబుల మోతలు ఆగకపోవటం ఇందుకు తార్కాణం. కొన్ని దేశాలు మధ్యవర్తి పాత్ర పోషిస్తేనే, ఘర్షణల్లోని నిరర్థకతను వైరి దేశాలకు గుర్తుచేసి ఒప్పిస్తేనే ఆ దిశగా అడుగులు పడతాయి. కానీ ఈసారి అందుకు భిన్నంగా జరిగింది. పెను మారణహోమాన్ని సృష్టిస్తాననీ, ఇరాన్ నాగరికత మొత్తాన్ని తుడిచిపెట్టేస్తాననీ ట్రంప్ చేసిన హెచ్చరిక చర్చలకు దారులు పరిచింది. యుద్ధనేరాల్లో అగ్రభాగాన ఉండే 'మారణహోమం' బెదిరింపు చర్చల సాధనంగా మారటం అత్యంత ప్రమాదకర పరిణామం. ఇవాళ ఇరాన్‌కి ఎదురైన పరిస్థితే రేపన్నరోజు వేరే దేశాలకూ ఎదురుకావొచ్చు. తాను వేరే దేశాధ్యక్షుణ్ణి అపహరించవచ్చు... కానీ ఇరాన్ మాత్రం ఆత్మరక్షణకు ఎలాంటి చర్యలూ తీసుకోకూడదన్నది ట్రంప్ నీతి. అమెరికాతో దాదాపు సమవుజ్జీలుగా ఉండి కూడా చైనా, రష్యాలు అమెరికా వైఖరిని నిర్ద్వంద్వంగా ఖండించలేకపోయాయి. భద్రతా మండలిలో ఒత్తిడి చేయలేకపోయాయి. ఉక్రెయిన్ చేస్తున్న దాడులకు అమెరికా సాయం చేస్తున్నది గనుక తాము ఇరాన్‌కు సహకరిస్తున్నామని మాత్రం రష్యా చెప్పింది. బాధిత దేశంగా తనను తాను చిత్రించుకుంటూ రెండేళ్ల పాటు గాజాను ఇజ్రాయెల్ వల్లకాడు చేస్తున్నా నోరు మెదపని దేశాలు...

ఇరాన్ విషయంలోనూ మౌన ప్రేక్షకులుగా మిగిలిపోయాయి. అన్ని మర్యాదలూ మంటగలిపి, మతి చలించినట్టు ప్రవర్తిస్తున్న ట్రంప్ ఇరాన్‌పై అణ్వస్త్ర దాడికి తెగబడతారన్న భయంతోనే చివరి నిమిషంలో చైనా కదిలింది. అది నచ్చజెప్పనట్టయితే ఇరాన్ అంగుళమైనా వెనక్కి తగ్గేది కాదు. కాల్పుల విరమణ కోసం ఇరాన్ తమను ప్రాధేయపడిందని అమెరికా యుద్ధశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ స్వోత్కర్షకు పోతున్నారు. ట్రంప్ ఇరాన్ విషయంలో చాలా అసహనంగా ఉన్నారని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అంటున్నారు. కానీ ట్రిగ్గర్‌పైన వేళ్లతోనే ఈ ఒడంబడికకు సిద్ధపడ్డామనీ, శత్రువు వైపు చిన్న పొరపాటు జరిగినా సర్వశక్తులూ ఒడ్డి ప్రతిఘటిస్తామనీ ఇరాన్ ప్రకటించింది. కనుక ఈ స్వల్పకాల శాంతిపై ఎవరూ భరోసా పెట్టుకోనవసరం లేదు. ఏ క్షణంలోనైనా అది నీటి బుడగలా మటుమాయం కావొచ్చు. ఇంటా బయటా పెద్ద వినాశకారిగా పరిణమించిన ట్రంప్‌ను అభిశంసన ద్వారా అమెరికా సాగనంపే వరకూ శాంతి, సంధి వంటివి క్షణభంగురాలు!

